ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
5
సోమవారం 8 జనవరి 2024


గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు


తెనాలిలో ముత్యాల ముగ్గులు తీర్చిదిద్దుతున్న మహిళలు

ఇలపై.. ఇంద్రధనుస్సు

- తెనాలిలో రంగవల్లుల సంబరం
- విజేతలకు గణేష్ యూత్ బహుమతులు
- ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీకి విశేష స్పందన
- విజేతలకు నగదు పురస్కారం.. పట్టుచీర


ప్రథమ బహుమతి పొందిన ముగ్గు (విజేత నాగశ్రీదేవి)


రెండవ బహుమతి పొందిన ముగ్గు (విజేత ఎన్. దుర్గాభవాని)


మూడవ బహుమతి పొందిన ముగ్గు (విజేత పి.సాయిచైతన్య)


ముగ్గులను పరిశీలిస్తున్న మేజిస్ట్రేట్ శ్రీసీత, మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజ కుమారి, గణేష్ యూత్ మురళి

తెనాలి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఇలపైకి ఇంద్రధనుస్సు దిగి వచ్చిందా అన్నట్లుగా సప్తవర్ణ శోభితంగా.. సంస్కృతి.. సంప్రదాయాలు ఉట్టిపడేలా నారీమణులు ముగ్గులను తీర్చిదిద్దారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు తీర్చిదిద్దిన రంగవల్లులతో తెనాలి పులకించింది. సంక్రాంతిని ప్రతిబింబించే గొబ్బెమ్మలు, చెరుకుగడలు, పాలపొంగులు, హరిదాసుల బొమ్మలు, ధాన్యపు రాశుల తో అలంకరించిన ముగ్గులు చూపరులను కట్టిపడేశాయి. వారం ముందే సంక్రాంతి వచ్చిందా అన్నంత సంబరంగా తెనాలిలో ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు ఆదివారం జరిగాయి. పోటీకి మహిళలు, విద్యార్థినుల నుంచి విశేష స్పందన లభించగా ఆ ప్రాంతంలో ముగ్గుల హరివిల్లు ఆవిష్కృతమైంది. చిట్టిచేతులతో చిన్నారులు.. కొంగు బిగించిన మహిళలు.. రంగవల్లులను తీర్చిదిద్దారు. సందేశాత్మకంగా, సంప్రదాయం ఉట్టిపడేలా.. సంక్రాంతి శోభను ముందస్తుగా కళ్లకు కట్టినట్లుగా ముగ్గులు వేశారు. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంకు ముత్యాల ముగ్గుల పోటీలు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గ సీమ సుకేతన సంయుక్తంగా అంగలకుదురు గణేష్‌యూత్ సౌజన్యంతో ఆదివారం తెనాలిలో ముగ్గుల పోటీ జరిగింది. స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన ముత్యాల ముగ్గులు పోటీలకు విశేష స్పందన లభించింది. పోటీలో పాల్గొనేందుకు తెనాలి పట్టణ వాసులే కాకుండా బాపట్ల, గుంటూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి మహిళలు, యువతులు, విద్యార్థునులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారు వేసిన రంగురంగుల ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి. పదేళ్ల పాప నుంచి డెబ్బై ఏళ్ల వృద్ధుల వరకు ఉత్సాహంగా పోటీలో పాల్గొని ముగ్గులను తీర్చిదిద్దారు.

విజేతలు వీరే..

ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన డి.నాగశ్రీదేవికి రూ.6వేలు నగదు, ద్వితీయ బహుమతి సాధించిన ఎస్.దుర్గాభవానీకి రూ4 వేలు, తృతీయ బహుమతి సాధించిన పి.సాయిచైతన్యకు రూ.3 వేలతో పాటు ముగ్గురు విజేతలకు పట్టుచీరలు అందజేశారు. నాలుగో బహుమతి కింద నలుగురికి, ఐదో బహుమతి కింద 20 మందికి పట్టుచీరలు అందజేశారు. దీంతో పాటు ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులను గణేష్ యూత్ నిర్వాహకులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా వాసిరెడ్డి ప్రియబాంధవి, తాడిబోయిన జ్యోతి, పాటిబండ్ల మహాలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రెండో అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ జె.శ్రీసీత, ఏపీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజ కుమారి, గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, సభ్యులు కనగాల నాగభూషణం, బొద్దులూరు వేణు, గొల్లపూడి సాయిగిరి, షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.




ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తున్న 2వ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీసీత, రాజకుమారి, మురళి

- గుంటూరులో రంగవల్లుల సంబరం
- రంగవల్లులతో పులకించిన ఎన్టీఆర్ స్టేడియం
- విజేతలకు శ్రీభ్రమర, వికాస్ హస్పిటల్స్ బహుమతులు
- సంక్రాంతి పండుగకు ముగ్గులతో సరికొత్త రూపం: గల్లా రామచంద్రరావు

గుంటూరు(విద్య), జనవరి 7: వారం ముందే సంక్రాంతి వచ్చిందా అన్నంత సంబరంగా గుంటూరులో ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు జరిగాయి. పోటీకి మహిళలు, విద్యార్థునుల నుంచి విశేష స్పందన లభించగా ఆ ప్రాంతంలో ముగ్గుల హరివిల్లు ఆవిష్కృతమైంది. ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని అతిథులు హర్షం వ్యక్తం చేశారు. సంక్రాంతి విశిష్టతను తెలిపే ముగ్గులతో పాటు నవధాన్యాల విశిష్టతను వివరించే రంగవల్లులు చూపరులను విశేషంగా ఆక ట్టుకున్నాయి. ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంకు ముత్యాల ము గ్గుల పోటీలు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన సంయుక్తంగా శ్రీభ్రమర, వికాస్ హస్పిటల్స్ సౌజన్యంతో ఆదివారం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన పోటీలకు జిల్లా నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో మహిళలు, యువతులు, విద్యార్థునులు హాజరయ్యారు. సంస్కృ తి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులను తీర్చిదిద్దారు. పోటీల నేపథ్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక

కార్యక్రమాలు అలరించాయి. మహిళలు, విద్యార్థినులతో పాటు చిన్నారులు సైతం ముగ్గుల సంబరంలో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. మద్ది సునీత, మద్దుకూరి మధుభారతి, కొత్తపల్లి రాజీవని న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీ భ్రమర, వికాస్ హాస్పిటల్స్ అధినేత గల్లా రామచంద్రరావు మాట్లాడుతూ తెలు గు సంస్కృతి, సంప్ర దాయాలకు ప్రతీకగా నిలిచేది సంక్రాంతి పండుగని, దీనికి సరి కొత్త రూపాన్ని ఇచ్చే ది రంగవల్లులని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాల్ని కొనసాగిస్తూ ఆంధ్రజ్యోతి ఏటా మహిళల్ని ప్రోత్సహించ డానికి ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం హర్షణీ యమన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్‌తరాలకు తెలుగు, సంస్కృతి, సంప్రదాయాలకు నేటి మహిళలు వారధులుగా నిలవాలన్నారువి


ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

విజేతలు వీరే..

ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతిగా రూ.6 వేలు అడ్డెపల్లి సునీత గెలుచుకోగా, ద్వితీయ బహుమతిగా రూ.4 వేలు ఏ శాంతి, తృతీయ బహుమతిగా రూ.3 వేలు గ్రంధి సురేఖ అందుకున్నారు. కన్సోలేషన్ బహుమతుల్ని కే చందన, జే శ్రీజ్యోతి, బీ మాధవీలత, ఆర్ గీతాంజలి, ఆర్ నాగలక్ష్మి తదితరులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త సోమేపల్లి శివప్రసాద్, ఆంధ్రజ్యోతి డీజీఎం సూదా రామచంద్రరావు, బ్యూరో ఇన్‌చార్జి గింజుపల్లి భాస్కరావు, ఎడిషన్ ఇన్‌చార్జి సూర్యదేవర సాంబశివరావు, యాడ్ మేనేజర్ ముప్పా సుబ్బారావు, సర్క్యులేషన్ ఇన్‌చార్జి తియ్యగూర విజయ భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రథమ బహుమతి పొందిన ముగ్గు (విజేత అడ్డెపల్లి సునీత)


రెండవ బహుమతి పొందిన ముగ్గు (విజేత ఎ.శాంతి)


మూడో బహుమతి పొందిన ముగ్గు (విజేత గ్రంధి సురేఖ)




ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తున్న గల్లా రామచంద్రరావు సోమేపల్లి శివప్రసాద్

నృసింహస్వామి సేవలో లోకేశ్

- మంగళగిరి ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- 20 లక్షల విలువ చేసే ఆభరణాల వితరణ
- పానకాలస్వామి నడక మార్గంలో మెట్ల పూజ
- హాజరైన భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మిణి, దేవాన్ష్

మంగళగిరి సిటీ, జనవరి 7: మంగళగిరిలో ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఎగువ, దిగువ సన్నిధులతోపాటు శివాలయంలో ఆదివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మిణి, తనయుడు దేవాన్ష్‌తో కలిసి లోకేశ్ మంగళాద్రి క్షేత్రాన్ని సందర్శించారు. తూర్పు రాజగోపురం వద్ద దేవస్థానం అధికారులు లోకేశ్ కుటుంబ సభ్యులకు ఘనస్వాగతం పలికారు. శ్రీలక్ష్మీనృసింహస్వామి, శ్రీచెంచులక్ష్మీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి పట్టువస్త్రాలను సమర్పించారు. చెంచులక్ష్మీ అమ్మవారికి బంగారు కిరీటం, రాజ్యలక్ష్మీ అమ్మవారికి బంగారు పంచపాత్ర, ఉద్ధరిణి అందజేశారు. అక్కడి నుంచి కాలినడకన శివాలయం చేరుకుని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివార్లను దర్శించుకున్నారు. స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. గతంలో ఆయన మొక్కుకున్న మొక్కును తీర్చుకునే నిమిత్తం పానకాలస్వామి సన్నిధిని చేరుకునే నడక మార్గంలో లోకేశ్ కుటుంబ సభ్యులతో కలిసి మెట్ల పూజ చేశారు. పానకాల స్వామి సన్నిధిలో పానకాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం రాజ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుని కంఠహారం(నెక్లెస్) సమర్పించారు. స్వామివార్లకు సుమారు 20 లక్షల విలువ చేసే 320 గ్రాముల బంగారు ఆభరణాలను లోకేశ్ కుటుంబ సభ్యులు ఈవో ఎ.రామకోటిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబ ద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఈవో రామకోటిరెడ్డికి బంగారు ఆభరణాలను అందజేస్తున్న భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మిణి, దేవాన్ష్


ఆలయంలో ప్రజలతో..

రేంజ్‌లో 16 మంది సీఐల బదిలీ


గుంటూరు, జనవరి 7: రేంజ్ పరిధిలో 16 మంది సీఐలను బదిలీ చేస్తూ ఐజీ పాలరాజు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీస్ శాఖలో బదిలీల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఎస్ఐలను బదిలీ చేయగా తాజాగా సీఐలను బదిలీ చేశారు. బీ అశోక్‌కుమార్‌ను చిలకలూరిపేట రూరల్ నుంచి నెల్లూరు వన్ టౌన్‌కు, వీ శ్రీని వాసరెడ్డిని ఒంగోలు రూరల్ సర్కిల్ నుంచి నాయుడుపేటకు, కే నరసింహా రావును నాయుడుపేట నుంచి సంతమాగులూరుకు, బీ ప్రభాకర్‌ను సంతమాగులూరు నుంచి రేంజ్ వీఆర్‌కు, ఏ రాజమోహనరావును చుండూరు సర్కిల్ నుంచి ఒంగోలు రూరల్ సర్కిల్‌కు బదిలీ చేశారు. అదేవిధంగా డీ జగన్మోహనరావును రేంజ్ వీఆర్ నుంచి నాయుడుపేట సర్కిల్‌కు, వై వీర సోమయ్యను నాయుడుపేట సర్కిల్ నుంచి రేంజ్ వీఆర్ గుంటూరుకు, జీ దశరథ రామయ్యను రేంజ్ వీఆర్ నుంచి తెనాలి వన్ టౌన్‌కు, కే చంద్రశేఖర్‌ను తెనాలి వన్ టౌన్ నుంచి రేంజ్ వీఆర్‌కు, ఖాజా అల్తాఫ్‌హుస్సేన్‌ను పొన్నూరు టౌన్ నుంచి నెల్లూరు ఫోర్త్ టౌన్‌కు, బీవీవీ సుబ్బారావు ను నెల్లూరు ఫోర్త్ టౌన్ నుంచి రేంజ్ వీఆర్‌కు, సీ కృష్ణారెడ్డిను కమాండ్ కం ట్రోల్ రూమ్ తిరుపతి నుంచి నరసరా వుపేట వన్ టౌన్‌కు బదిలీ చేశారు. ఏ అశోక్ కుమార్‌ను నరసరావుపేట వన్‌టౌన్ నుంచి పల్నాడు డీసీఆర్బీకు, ఎన్ నరసింహారావును పల్నాడు డీసీఆర్బీ నుంచి రేంజ్ వీఆర్‌కు, యూ శోభన్‌బాబును పల్నాడు ట్రాఫిక్ నుంచి డీటీఆర్‌బీ పల్నా డుకు, టీ విజయకృష్ణను డీటీఆర్‌బీ నుంచి పల్నాడు రేంజ్ వీఆర్‌కు బదిలీ చేశారు.

దిక్సూచి DIKSUCHI

కరెంట్ అఫైర్స్ / జనరల్ ఎస్సే

ఉల్ఫా శాంతి ఒప్పందం

ఈశాన్య భారతదేశం... భౌగోళికంగా, వాతావరణపరంగా, సాంస్కృతిక, భౌతిక లక్షణాల పరంగా మిగతా భారతదేశంతో పోలిస్తే చాలా భిన్నం. కొండ ప్రాంత తెగలతో కూడిన ఆ ప్రాంతంలో స్వేచ్ఛా కాంక్ష, సాంస్కృతిక అస్థిత్వ ఆకాంక్ష పిసరంత ఎక్కువే. ఆ ప్రాంతంలో అస్సాం రాష్ట్రానిది భిన్న నేపథ్యం.



బ్రిటిష్‌వారి కాలంలో 1820లో అస్సాం ప్రాంతంలో మూడు విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. బ్రిటిష్‌వారు అస్సాం టీ వ్యాపారాన్ని భారీ ఎత్తున చేపట్టి తేయాకు తోటలను విస్తరించారు. అదే సమయంలో ఆ ప్రాంతంలో బొగ్గు, చమురు నిల్వల నిక్షేపాలు కనుగొనడంతోపాటు వాటి వెలికితీత ప్రారంభమైంది. కార్మిక సాంద్రత గల ఈ రంగాలకు స్థానిక కూలీల కొరత ఏర్పడింది. దీనితో బ్రిటిష్‌వారు దేశంలోని విభిన్న ప్రాంతాల నుంచి పనివారిని, బెంగాల్ నుంచి విద్యావంతులైన ఉద్యోగస్తులను ఈ ప్రాంతానికి తీసుకురావడం ప్రారంభించారు. కాలక్రమంలో ఆ ప్రాంత స్థానిక ప్రజల అస్తిత్వం, సహజవనరుల అందుబాటు నిర్వీర్యమయ్యాయి. 1947లో భారతదేశ విభజన, తూర్పు పాకిస్తాన్‌లో అస్థిర పరిస్థితుల కారణంగా భారీ సంఖ్యలో ఆ ప్రాంతం నుంచి కాందిశీకులు సరిహద్దు అస్సాంలోకి ప్రవేశించారు. దీనితో ఆ ప్రాంత స్థానిక ప్రజల్లో సాంస్కృతిక, భాషా, రాజకీయపర అస్తిత్వం, సహజ వనరులపై హక్కుల పరంగా అభద్రత భావం పెరిగాయి.

● చారిత్రకంగా దోపిడీకి, నిర్లక్ష్యానికి గురైన ఆ ప్రాంతంలో స్థానికులు తమ ప్రయోజనాలు కాపాడుకోవడానికి, హక్కుల సాధనకు ఉద్యమించారు. 1967లో ఏర్పడిన ఆల్ అస్సాం స్టూడెంట్ యూనియన్(ఏఏఎస్‌యూ) వంటి సంస్థలు ఉద్యమాలు చేపట్టాయి. 1971లో బంగ్లాదేశ్ విముక్తి పోరాట సమయంలో ఆ ప్రాంతం నుంచి భారీ ఎత్తున కాందిశీకులు సరిహద్దు అస్సాంకు పోటెత్తారు. వారందరినీ ప్రభుత్వం ఓటర్ల జాబితాలో చేర్చుతుండడంతో స్థానికులు తమ ప్రాంతంలోనే మైనార్టీలుగా మారారు. దీనితో ఏఏఎస్‌యూ 1979లో అస్సాం ఉద్యమాన్ని చేపట్టింది. అక్రమ వలసదారులను ఓటర్ల జాబితాలో చేర్చడాన్ని అలాగే బెంగాల్, బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చిన బెంగాలీలను వ్యతిరేకిస్తూ సత్యాగ్రహం చేసింది.

● ఏఏఎస్‌యూలోని అతివాద నాయకులైన భీమకాంత బురాగోహైన్, అరబింద్ రాజ్‌ఖోవా, అనుప్ చేతియా, ప్రదిప్ గొగోయ్, భద్రేశ్వర్ గోహైన్, పరేష్ బారువాలు 1979లో భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'సార్వభౌమ అస్సాం' డిమాండ్‌తో సాయుధ వేర్పాటువాద ఉద్యమాన్ని ప్రారంభించారు. తొలుత పీడిత ప్రజలకు సహాయం చేసే ఉద్యమంగా తమ విధానాలు ఉంటాయని తెలిపినా అనతి కాలంలోనే కిడ్నాపులు, బాంబు పేలుళ్లు, దోపిడీలు, ఆయుధాల సమీకరణ, మాదక ద్రవ్యాల రవాణా, ప్రభుత్వ దళాలతో ప్రత్యక్ష పోరాటం వంటి చర్యలను ఉధృతం చేశారు.

● మియన్మార్, బంగ్లాదేశ్ వంటి సరిహద్దు దేశాల్లో, అడవుల్లో తమ స్థావరాలు ఏర్పాటు చేసుకుని భారత సైనిక దళాలకు చిక్కకుండా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తూ భారత్‌లో తీవ్రవాద కార్యకలాపాలు మొదలుపెట్టారు. 90వ దశకం నాటికి అస్సాం ప్రాంతంలో 'ఉల్ఫా' విశేష ప్రాబల్యం పొందింది. సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నామనే భావాన్ని వ్యాప్తి చేసింది.

● 1985లోనే రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ఉల్ఫా సంస్థకు మాతృక అయిన ఏఏఎస్‌యూతోపాటు మరికొన్ని ఉద్యమ సంస్థలను చర్చలకు ఆహ్వానించింది. ఆరేళ్ల సుదీర్ఘ అస్సాం ఉద్యమ పోరాటానికి ఏఏఎస్‌యూ స్వస్తి పలికి భారత ప్రభుత్వంతో 'అస్సాం ఒప్పందం' చేసుకుంది. ఏఏఎస్‌యూ, ఆల్ అస్సాం గణ సంగ్రామ పరిషత్, కేంద్ర ప్రభుత్వం, అస్సాం రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఈ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన వారిలో 1951 తరవాత, 1971కి ముందు వచ్చిన వారికి మాత్రమే పౌరసత్వం ఇచ్చి మిగిలినవారిని ఓటర్ల జాబితా నుంచి తీసివేసి చట్ట ప్రకారం తిప్పి పంపేం దుకు సమ్మతించింది. అస్సాం స్థానికులకు రాజ్యాంగపరంగా భద్రత కల్పించేందుకు, రాష్ట్ర సరిహద్దులను పటిష్ఠం చేసి నిఘా పెంచేందుకు అంగీకరించింది. దీనితో అస్సాం ఉద్యమ పోరాటానికి స్వస్తి పలికిన ఏఏఎస్‌యూ, ఏఏజీఎస్‌పీ, ఇతర ఉద్యమ సంస్థలు కలసి 'అస్సాం గణ పరిషత్(ఏజీపీ)' అనే ప్రాంతీయ రాజకీయ పార్టీగా ఏర్పడ్డాయి. 1985 డిసెంబరు ఎన్నికల్లో ఈ పార్టీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

● అయినప్పటికీ అస్సాం ప్రాంతంలోకి అక్రమ చొరబాట్లు మాత్రం ఆగలేదు. అదేవిధంగా ఉల్ఫా తన విప్లవాత్మక ఉద్యమ పంథాను వీడక ఉద్యమాన్ని మరింత తీవ్రం చేసింది. ప్రభుత్వాన్ని, అధికారులను 'అస్సాం గణ పరిషత్' ప్రభావితం చేయడం మొదలుపెట్టింది. యూనిలివర్, టాటా టీ వంటి వాణిజ్య సంస్థలను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడింది.

● ఈ నేపథ్యంలో ఉల్ఫా తీవ్రవాదుల అణచివేతకు అంతర్జాతీయ వాణిజ్య సంస్థలు, వ్యాపార వర్గాలనుంచి భారత ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. దీనితో భారత ప్రభుత్వం ఉల్ఫా తీవ్రవాదుల ఏరివేతకు 'ఆపరేషన్ భజరంగ్'ను చేపట్టింది. 1200ల మందికి పైగా ఉల్ఫా తీవ్రవాదులను అరెస్ట్ చేసింది. అస్సాంను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించి రాష్ట్రపతి పాలన విధించింది. ఆర్మ్‌డ్ ఫోర్సెస్ స్పెషల్ పవర్స్ యాక్ట్‌ను అమల్లోకి తెచ్చింది. దీనివల్ల ఉల్ఫా అగ్రశ్రేణి నాయకత్వం చాలావరకు అరెస్ట్ కావడం/మరణించడంతో ఒక వర్గం ఉల్ఫా తీవ్రవాదులు లొంగిపోవడానికి నిర్ణయించుకున్నారు. పరేష్ బారువా నాయకత్వంలో మరికొంతమంది ఉద్యమాన్ని వీడేందుకు సమ్మతించలేదు. ఈ కారణంగా ఉల్ఫాలో 1992లో చీలిక వచ్చింది. లొంగిపోయిన ఉల్ఫా తీవ్రవాదులను సరెండర్డ్ ఉల్ఫాగా పరిగణించారు. వీరు ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఉల్ఫా తీవ్రవాదులను, వారి కుటుంబాలను రహస్యంగా హతమార్చడంతో ఈ సుదీర్ఘ పోరాటంలో అలసిపోయిన ఉల్ఫా తీవ్రవాదులు భారీ సంఖ్యలో లొంగిపోయారు. 1991 నుంచి 1998 మధ్య కాలంలో ఎనిమిది వేలమం ది తీవ్రవాదులు లొంగిపోయినట్లు అంచనా. భారత సైన్యం కూడా ఉల్ఫా ఉగ్రవాదులను సరిహద్దు ప్రాంతాల నుంచి ఏరివేయడం ప్రారం భించింది. భారత అభ్యర్థన మేరకు భూటాన్ ప్రభుత్వం తమ భూభాగంలో ఉన్న ఉల్ఫా క్యాంప్‌లను 2003లో తమ రాయల్ ఆర్మీ చేత 'ఆపరేషన్ ఆల్ క్లియర్' పేరుతో నాశనం చేయించింది. ఉద్యమ విరమణకు ఉల్ఫాలో ఒత్తిడి పెరిగింది. 2003లో ఉల్ఫా మూడు కండి షన్లతో భారత ప్రభుత్వంతో చర్చలకు ప్రతిపాదించింది. భారతదేశం వెలుపల, ఐక్యరాజ్య సమితి పర్యవేక్షణలో అస్సాం సార్వభౌమాధికారం ప్రధానాంశంగా చర్చలు ఉండాలని ఉల్ఫా విధించిన ఆంక్షలకు ప్రభుత్వం సమ్మతించలేదు. 2005లో ఉల్ఫా పదకొండుమంది సభ్యులతో ఇందిరా రైసోమ్ గోస్వామి(అస్సామీ రచయిత్రి, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత) ఆధ్వర్యంలో 'పీపుల్స్ కన్సల్టేటివ్ గ్రూప్'ను ఏర్పాటు చేసి చర్చలకు ప్రతిపాదించింది. మూడు రౌండ్ల అనంతరం ఉల్ఫా చర్చలను బహిష్కరించి తిరిగి హింసాత్మక చర్యలు కొనసాగించింది.

● 2008లో అరబింద్ రాజ్ ఖోవా వంటి కమాండర్స్ మళ్ళీ ప్రభుత్వంతో చర్చల ప్రస్తావన తెచ్చారు. చర్చలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఈ వర్గాన్ని చర్చలను వ్యతిరేకిస్తున్న పరేష్ బారువా వర్గం ఉల్ఫా నుంచి బహిష్కరించింది. ఇలా 2012లో ఉల్ఫా(ఇండిపెండెంట్)గా ప్రకటించుకుని అస్సాం సార్వభౌమత్వమే తమ ఆశయంగా పునరుద్ఘాటించారు.

● అరబింద్ రాజ్ ఖోవా వర్గం 2012లో 12 డిమాండ్ల చార్టర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించి చర్చల నిమిత్తం ప్రభుత్వ క్యాంప్‌లలో పన్నెండేళ్లు నిరీక్షించింది. రాజ్ ఖోవా వర్గం ప్రతిపాదించిన డిమాండ్లలో స్థానిక తెగలకు భూ సంబంధ హక్కులు, నూతన రిజర్వేషన్లు, స్థానిక సంస్కృతి-సంప్రదాయాలు, భాషల పరిరక్షణ, స్థానిక ఖనిజ సంపద వనరుల్లో స్థానికుల వాటా, బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలను అడ్డుకోవడం, వలస వచ్చినవారిని తిప్పి పంపడం, పౌరసత్వ రిజిస్టర్ల సవరణ, లొంగిపోయిన మిలిటెంట్లకు పునరావాస ప్యాకేజీ వంటి అంశాలు ఉన్నాయి.

● 2023 ఏప్రిల్‌లో భారత ప్రభుత్వం స్పందించి ఒక రౌండ్ చర్చలు జరిపింది. తరవాత 2023 డిసెంబరు 29న కేంద్ర ప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం, అరబింద్ రాజ్ ఖోవా నేతృత్వంలోని ప్రోటాల్క్స్ ఉల్ఫా వర్గం కలసి త్రైపాక్షిక శాంతిఒప్పందం చేసుకున్నాయి.



ఎం.బాలలత, సివిల్స్ మెంటార్

త్రైపాక్షిక శాంతి ఒప్పందం ప్రయోజనాలు

● తొమ్మిది వేలమందికి పైగా మిలిటెంట్లు లొంగిపోవడంతో అస్సాంలోని 85 శాతం ప్రాంతాల నుంచి ఆర్మ్‌డ్ ఫోర్సెస్ స్పెషల్ యాక్ట్‌ను ఉపసంహరించనున్నారు.

● అస్సాంలోని 127 అసెంబ్లీ స్థానాల్లో 97 స్థానాలను స్థానిక అస్సామీలకు రిజర్వ్ చేస్తారు. భవిష్యత్తులో నిర్వహించే డీలిమిటేషన్ ప్రక్రియలో ఈ విధానాన్ని అనుసరిస్తారు.

● తక్షణమే 1.5 లక్షల కోట్ల పెట్టుబడులతో అస్సాం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తూ ఇతరత్రా ప్యాకేజీలు, భారీ ప్రాజెక్టులు కేటాయిస్తారు.

● ఉల్ఫా డిమాండ్ల పరిష్కారానికి చొరబాట్ల నిరోధానికి అక్రమ వలసదారుల ఏరివేతకు ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుంది.

● ఈ త్రైపాక్షిక ఒప్పందంతో దాదాపు వేయి మందిని బలిగొన్న హింసాత్మక ఉద్యమానికి తెరపడిందని, అస్సాంలో శాంతి స్థాపన జరిగిందని కేంద్ర హోంమంత్రి ప్రకటించడం అర్ధసత్యమనీ, మియన్మార్ నుంచి ఉద్యమాన్ని కొనసాగిస్తున్న పరేష్ బారువా నేతృత్వంలోని ఉల్ఫా(ఇండిపెండెంట్) వర్గం క్రియాశీలంగా ఉండగా సంపూర్ణ శాంతి ఎలా సాధ్యమౌతుందని విమర్శకులు ప్రశ్నిస్తున్నారు.

● ఉల్ఫాకు గత 44 ఏళ్ల నుంచి ఇప్పటివరకూ చుట్టుపక్కల దేశాలైన బంగ్లాదేశ్, మియన్మార్, చైనా, పాకిస్తాన్‌ల సహాయం లభిస్తోంది. పాకిస్తాన్ ఐఎస్ఐ నుంచి వీరు ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. చైనా, ఇస్లామిక్ (హర్కత్ ఉల్ జిహాద్ ఇ ఇస్లామీ తదితరాలు) ఉగ్రవాద సంస్థల నుంచి వీరికి ఆయుధ సహాయం అందుతోంది. పరేష్ బారువా గతంలోనే అల్ ఖైదా నేత ఒసామా బిన్ లాడెన్‌తో చర్చలు జరిపేంత నెట్‌వర్క్‌ను ఏర్పరచుకున్నాడు. పైగా గత పన్నెండేళ్ల నుంచి ప్రభుత్వ క్యాంప్‌లలో ఆశ్రయం పొందుతూ పునరావాస సహాయం కోసం ఎదురు చూసి విసిగిన అనేకమంది మిలిటెంట్లు తిరిగి పరేష్ బారువా నేతృత్వంలోని ఉల్ఫా వర్గంలో చేరినట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ప్రస్తుత త్రైపాక్షిక ఒప్పందంతో అస్సాంలో పూర్తిస్థాయి శాంతి నెలకొల్పడమనేది సందేహమే. ప్రభుత్వం చర్చల అంశాన్ని పన్నెండేళ్లు సాగదీసి వ్యూహాత్మకంగా రాజ్ ఖోవా వర్గం డిమాండ్లపై పట్టుపట్టకుండా వారు విసుగు చెంది పునరావాసం కోసం మాత్రమే బేరమాడేలా చేసిందని ఇది ఎప్పటికైనా వారు తమ డిమాండ్ల కోసం తిరిగి ఉద్యమించడానికి దారితీయవచ్చని విశ్లేషకుల అంచనా!

● ప్రస్తుత శాంతి ఒప్పందం అనేది అటు ప్రభుత్వం ఎన్నికల సమయంలో లబ్ది పొందేందుకు ఇటు రాజ్ ఖోవా వర్గ పునరావాసానికి మాత్రమే ఉపయోగపడిందనీ అసలు ఉద్యమ కారణం అయిన అక్రమ వలసల అంశంపై నిర్దిష్ట చర్యలు లేకుండానే ఒప్పందం ముగిసిందనీ అస్సాం ప్రాంతానికి ఒనగూరింది ఏమీ లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

● భారీ సంఖ్యలో మిలిటెంట్లు లొంగిపోవడం, అస్సాం ప్రాంతంలో దాదాపు 85 శాతం మిలిటరీ అజమాయిషీ నుంచి బయట పడడం వంటి సానుకూల అంశాలను విస్మరించరాదని ఆశావహుల అభిప్రాయం.

అర్థమెటికల్ రీజనింగ్

పోటీ పరీక్షల ప్రత్యేకం

పార్ట్-2

1. సూర్య పుట్టినప్పుడు అతని తండ్రి వయసు అతని సోదరుని కంటే 32 సంవత్సరాలు ఎక్కువ. సూర్య తల్లి వయస్సు, అతని సోదరి కంటే 25 సంవత్సరాలు ఎక్కువ. సూర్య పుట్టినప్పుడు అతని సోదరునికి 6 సంవత్సరాలు. అతని తల్లికి అతని తండ్రి కంటే 3 సంవత్సరాలు తక్కువ. అయిన సూర్య పుట్టినప్పుడు అతని సొదరి వయసు ఎన్ని సంవత్సరాలు?

ఎ) 10 సంll బి) 12 సంll సి) 8 సంll డి) ఏదీకాదు **సమాధానం: (ఎ)**

వివరణ: సూర్య పుట్టినప్పుడు అతని సోదరుని వయస్సు = 6 సం.

సూర్య పుట్టినప్పుడు అతని తండ్రి వయస్సు = సోదరుని కంటే 32 సంllలు ఎక్కువ అనగా = 32 + 6 = 38 సంll.

అతని తల్లి, తండ్రి కంటే 3 సంllలు చిన్నది అనగా 38 - 3 = 35 సంll.

అతని తల్లి, సోదరి కంటే 25 సంllలు పెద్ద అనగా సూర్య పుట్టినప్పుడు అతని సోదరి వయస్సు 35 - 25 = 10 సంll. ∴ సమాధానం 10 సంll.

2. ఒక బస్సు 'A' నగరం నుంచి బయలుదేరింది. బస్సు బయలుదేరే సమయానికి ప్రయాణికుల్లోని మహిళల సంఖ్య, పురుషుల సంఖ్యలో సగం. ఆ బస్సు 'B' నగరానికి చేరుకున్న తరవాత 10 మంది పురుషులు బస్సు దిగారు, ఐదుగురు మహిళలు బస్సు ఎక్కారు. ఇప్పుడు ఆ బస్సులో పురుషుల సంఖ్య, మహిళల సంఖ్య సమానం. అయితే ఆ బస్సు బయలుదేరిన సమయంలో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారు?

ఎ) 40 బి) 42 సి) 36 డి) 45 **సమాధానం: (డి)**



రీజనింగ్

వివరణ : 'A' నగరంలో బస్సు బయలుదేరిన సమయంలో మహిళల సంఖ్య పురుషుల సంఖ్యలో సగం కావున పురుషులు = 2x, మహిళలు = x

'B' నగరంలో 10 మంది పురుషులు బస్సు దిగారు. కావున 2x - 10

ఐదుగురు మహిళలు బస్సు ఎక్కారు కావున x + 5

ఇప్పుడు పురుషులు, మహిళలు సమానం కావున.2x - 10 = x + 5

2x - x = 5 + 10. x = 15

'A' నగరంలో బస్సు బయలుదేరినప్పుడు పురుషులు 2x = 2 x 15 = 30. మహిళలు x = 15. మొత్తం ప్రయాణికులు 30 + 15 = 45. ∴ సమాధానం 45.

3. ఒక క్రికెట్ మ్యాచ్‌లో P, Q, R, S అనే నలుగురు క్రీడాకారుల సరాసరి పరుగుల సంఖ్య 30. S అనే వ్యక్తి P కంటే 6 పరుగులు ఎక్కువ చేశాడు. Q అనే వ్యక్తి S కంటే 12 పరుగులు ఎక్కువ చేశాడు. Q, R వీరిద్దరూ కలిసి చేసిన పరుగుల సంఖ్య 70. అయితే 'P' చేసిన పరుగులు ఎన్ని?

ఎ) 20 బి) 22 సి) 28 డి) 40 **సమాధానం: (బి)**

వివరణ: P, Q, R, S నలుగురి సరాసరి పరుగుల సంఖ్య 30 కావున మొత్తం పరుగులు 30 x 4 = 120.

Q, R వీరిద్దరూ చేసిన పరుగులు 70 మొత్తం 120 నుంచి 70 తీసివేస్తే మిగిలిన 50 పరుగులు P, S చేయాలి. S అనే వ్యక్తి P కంటే 6 పరుగులు ఎక్కువ చేశాడు. S పరుగులు = P + 6. ఇప్పుడు 'S' స్థానంలో P + S = 50

P + P + 6 = 50

2P + 6 + 50

2P = 50 - 6

2P = 44

P = 44/2 = 22.

∴ సమాధానం 22 అవుతుంది.



డాక్టర్ పండిటి మీనాక్షి పవన్, సీనియర్ ఫ్యాకల్టీ



తాడికొండలో ఎస్మా జీవో కాపీలను దహనం చేస్తున్న అంగన్‌వాడీలు

ఎస్మా ప్రయోగం దుర్మార్గం

● సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యుడు ఎం. సుబ్బారావు ఆగ్రహం

● జీవో కాపీలు దహనం చేసిన అంగన్‌వాడీలు

తాడేపల్లి, జనవరి 7: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేశారు. 27వ రోజు ఆదివారం సమ్మె చేసి తాడేపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద జీవో కాపీలను దహనంచేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యుడు ఎం. సుబ్బారావు మాట్లాడుతూ అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడాన్ని సీపీఎంతీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎంతటి నిర్బంధాన్నైనా తట్టుకునే చైతన్యం అంగన్‌వాడీలకు ఉందన్నారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం కళ్లు తెరిచి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు కొట్టే కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు. కాగా అంగన్‌వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడాన్ని నిరసిస్తూ తాడేపల్లి మునిసిపల్ జోనల్‌కార్యాలయం వద్ద కార్మికులు జీవో కాపీలను దహనంచేసి వారికి మద్దతు తెలిపారు.

అంగన్‌వాడీలపై ఎస్మా అప్రజాస్వామికం..

తాడికొండ: అప్రజాస్వామికంగా అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించిందని సీపీఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు పేర్కొన్నారు. ఆదివారం తాడికొండలో అంగన్‌వాడీలపై ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మా జీవో ప్రతులను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడుగుతున్న అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించటం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మీ, సుబ్బాయమ్మ, కోటేశ్వ రమ్మ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి: సమస్యల పరిష్కారం కోరుతూ మంగళగిరిలో అంబేద్కర్ విగ్రహంవద్ద అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతుంది. అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించకపోగా ఎస్మా ప్రయోగించడంపై నిరసన వ్యక్తంచేశారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నేత పిల్లలమర్రి బాలకృష్ణ, సీఐటీయూ పట్టణ కార్యదర్శి వై.కమలాకర్‌రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.బాలాజీ, యూనియన్‌నేతలు వినీల, మేరీ రోజమ్మ, భూలక్ష్మీ పాల్గొన్నారు.

13వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

మంగళగిరిసిటీ,జనవరి 7: ఎంటీఎంసీ కార్యాలయం వద్ద ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె ఆదివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. సీఐటీయూ నేతల వీసం జవహర్ లాల్ మాట్లాడుతూ కార్మిక సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. సీఐటీయూ నేతలు ఎస్ఎస్ చెంగయ్య, పీ.పూర్ణ, ఏసు, వై.శివనాగేశ్వరరావు, కే.నాగేశ్వ రమ్మ, ఎం.నాగార్జున తదితరులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎంటీఎంసీ కార్యాలయం వద్ద జరుగుతున్న సమ్మెకు ఏఐఎఫ్‌టీయూ నేతలు, ఎర్రబాలెంలో సమ్మెకు సీపీఎం, సీఐటీయూ నేతలు సంఘీభావం తెలిపారు.

ఎస్టీయూ పట్టణ కమిటీ ఎన్నిక

మంగళగిరి, జనవరి 7: స్టేట్ టీచర్స్ యూనియన్ మంగళగిరి పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షురాలిగా బీఆర్ నగర్ మునిసిపల్ హైస్కూల్ హెచ్ఎం డి.ఉషాకుమారి, ఉపాధ్యక్షులుగా కే.మౌలాలీ, జీ.శ్రీదేవి, ఎస్కే దరియావలి, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే బషీరున్నీసా, గౌరవాధ్యక్షురాలిగా జీ.ఉషాలక్ష్మీ, గౌరవ సలహాదారులుగా ఎస్.జగ్జీవన్ రావు, ఎంవీ గిరి, మరికొందరిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఎస్టీయూ రాష్ట్ర నేతలు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

అటు వీడి.. ఇటు చేరి !

● మంగళగిరిలో టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు

● సమగ్రాభివృద్ధి నినాదంతో ఆకర్షితులవుతున్న నేతలు

● లోకేశ్ సమక్షంలో 160 కుటుంబాలు టీడీపీలోకి..


మంగళగిరి, జనవరి 7: మంగళగిరి సమగ్రాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసిరావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఇచ్చిన పిలుపునకు విశేషమైన స్పందన లభిస్తుంది. అభివృద్ధి నినాదానికి ఆకర్షితులైన మంగళగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు తటస్థులు, వివిధ రాజకీయపార్టీలకు చెందిన వారు, ప్రముఖులు టీడీపీలో చేరుతున్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఆదివారం సాయంత్రం పలువురు ప్రముఖులు లోకేశ్ సమక్షంలో టీడీపీ లో చేరారు. బీజేపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మంగళగిరి లక్ష్మీనరసింహ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జగ్గారపు రామమోహనరావు (రాము), ఆయన కుమారుడు జగ్గారపు రామ్‌లక్ష్మణ్ వివేక్‌తో పాటు మంగళగిరి పట్టణానికి చెందిన 100 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అలాగే, తాడేపల్లి పట్టణం 14వ వార్డుకు చెందిన పెద్దింటి బాబూరావు, బొల్లెద్దుల మరియన్న, నందిగం సదాశివరావుతోపాటు వైసీపీకి చెందిన 60 కుటుంబాల వారు లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. వీరందరికీ లోకేశ్ పసుపు కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ మంగళగిరిని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలు తమవద్ద వున్నాయన్నారు. మరో 3 నెలల్లో చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడబోయే ప్రజాప్రభుత్వంలో మంగళగిరి సమగ్రాభివృద్ధికి ఆ ప్రణాళికలను అమలు చేస్తామన్నారు. వివిధ రాజకీయ పార్టీల నేతలతోపాటు తటస్థులు, వివిధ రంగాల ప్రముఖులు, వ్యాపారవేత్తలు తనపై నమ్మకంతో పార్టీ లోకి రావడం సంతోషంగా వుందని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, మంగళగిరి, తాడేపల్లి టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జగ్గారపు రాముకు కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానిస్తున్న నారా లోకేశ్

లోకేశ్‌కు సమగ్ర శిక్షా ఉద్యోగుల వినతి

ఏపీ సమగ్రశిక్ష కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆదివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఉద్యోగుల క్రమబద్ధీకరణ, హెచ్ఆర్, మెడికల్ లీవులు, టీఏ, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీ, కారుణ్య నియామకాలు, జీవో65 రద్దు తదితర సమస్యలను అర్జీ రూపంలో అందజేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ సమస్యలను పరిష్క రించాలని ఉగ్యోగులు లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు.



సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న తెనాలి శ్రావణ్ కుమార్

సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదాం

● మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

మేడికొండూరు, జనవరి 7: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను వంచిస్తూ, వేధిస్తూ చేతకాని పరిపాలన సాగిస్తున్న సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదామని తాడికొండ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. జనసేన, టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం మేడికొండూరులో ఆదివారం రాత్రి జరిగింది. సమావేశానికి ఫిరంగిపురం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నార్నె శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగ వ్యవస్థలను కుప్పకూల్చి, పోలీసు, ప్రభుత్వ యంత్రాంగాన్ని తన చెప్పుచేతుల్లోకి తీసుకొని, తప్పుడు కేసులతో ప్రజలను వేధింపులకు గురిచేస్తూ పరిపాలన సాగిస్తున్న సీఎం జగన్‌రెడ్డిని సాగనంపాలని పవన్ కళ్యాణ్, చంద్రబాబు తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ప్రస్తుత సంక్షుభిత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత టీడీపీ, జనసేన పార్టీలపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో తాడికొండ నియోజక వర్గ జనసేన సమన్వయకర్త బేతపూడి విజయశేఖర్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి తడపర్తి కేశవ్, టీడీపీ, జనసేన నేతలు పలువురు పాల్గొన్నారు.

అడ్వెంచరాలో కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు

తాడేపల్లి, జనవరి 7: ఎంటీఎంసీ పరిధిలోని అడ్వెంచరాలో బాలబాలికలకు ఆదివారం జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా, ఏపీ చీఫ్ ఇన్స్ట్రక్టర్ కొడాలి రవిబాబుల ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త చాగంటి సాగర్‌చందు పోటీల్లో సర్టిఫికెట్లు సాధించిన వారిని అభినందించారు. ఈ పోటీల్లో పొట్లూరి అన్వి, అర్జున్‌లు బ్రౌన్ డిప్లొమోలు పొందగా, చాగంటి స్నేహిత, ఎస్ అక్షిత, గోవర్ధన్‌రెడ్డిలు గ్రీన్ బెల్ట్ సాధించారు. అలాగే మరో 14 మంది ఆరెంజ్, ఎల్లో, జూనియర్ రెడ్ బెల్ట్‌లు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.

చలపతి రామారావుకు

జీవితకాల సాఫల్య పురస్కారం

లాం(తాడికొండ)జనవరి 7: లాం చలపతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావుకు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు. రాజమహేంద్రవరంలోని వీ.జె ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ పురస్కార వేడుకలు శని, ఆదివారంలో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా నూఢిల్లీ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ దీపేంద్ర సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాదెండ్ల రామారావుకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా విద్యారంగంలో 30 సంవత్సరాలు అనుభవంగల రామారావు 200 పైగా పరిశోధనలు, 7 పుస్తకాలు, 3 పేటెంట్‌లను సొంతం చేసుకున్నారన్నారు. 32 మంది వైద్య విద్యారులకు మార్గ నిర్దేశం చేశారన్నారు. అందుకుగాను 2023 సంవత్సరంకు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. అవార్డును సౌత్ రీజీయన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.వీ.రమణ, ఈసీ మెంబర్స్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, డాక్టర్ ఎన్.ఎల్.ఎన్.ప్రసాద్‌రెడ్డిల చేతుల మీదుగా అందుకున్నారు. రామారావును కళాశాల ఛైర్మన్ వై.వీ. ఆంజనేయులు, సెక్రటరి వై.సుజిత్, అధ్యాపకులు అభినందించారు.

మైనార్టీలను మోసగించిన వైసీపీ

● టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి పోతినేని

దుగ్గిరాల, డిసెంబరు 4: గత నాలుగున్నరేళ్లుగా వైసీపీ ప్రభుత్వం మైనార్టీను మోసగిస్తూనే ఉందని టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధానకార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక షాదీఖానాలో మైనార్టీసెల్ నాయకులతో సమావేశం నిర్వహించారు. టీడీపీ మంగళగిరి నియోజకవర్గ ఉపాధ్యాయసంఘ అధ్యక్షుడు వల్లూరు నరసింహారావు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో పోతినేని మాట్లాడుతూ.. గెలిచాక నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడని నేతలను ఎంతో మందిని చూశామని, అలాంటిది ఓడిపోయిన నాటి నుంచి మంగళగిరి నుంచే మళ్లీ పోటీచేస్తానంటూ నియోజక వర్గంలో 27సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ఘనత లోకేశ్‌కే దక్కిందన్నారు. జిల్లా మైనార్టీసెల్ ప్రధానకార్యదర్శి అబ్దుల్‌గని మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. మైనార్టీసెల్ నేతలు ఇబ్రహీం, ఎండీ నిజాముద్దీన్, ఎండీ జలాలుద్దీన్, గూడూరు వెంకట్రావు కేసంనేని శ్రీఅనిత, పలువురు మైనార్టీసెల్ నేతలు పాల్గొన్నారు. అనంతరం మైనార్టీసెల్ గ్రామకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ కరీముల్లా, ఉపాధ్యక్షుడు షేక్‌ఖాసిం, షేక్ నసీమున్నీసా, ప్రధానకార్యదర్శి షేక్ జబ్బార్, కార్యదర్శులుగా షేక్ గౌస్, షేక్ యాసిన్‌లు ఎన్నికయ్యారు.

భూములిచ్చిన రైతులను మోసం చేస్తున్నారు

● సీపీఐ రాష్ట్ర సహాయక కార్యదర్శి ముప్పాళ్ళ

తుళ్లూరు జనవిరి 7: రాజధాని అమరావతిలో అన్ని వర్గాల ప్రజలను వైసీపీ ప్రభుత్వం వంచించిందని, ఒక్క రూపాయి తీసుకోకుండా రాజధాని అమరావతి నిర్మాణానికి 33 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులను మోసం చేసిందని సీపీఐ రాష్ట్ర సహాయక వర్గ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు ధ్వజమెత్తారు. రాజధాని అమరావతి రైతులు, రైతు కూలీల సమస్యలను పరిష్కరించాలని విజయవాడ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సోమవారం సీఆర్డీఏ కమిషనర్‌కి అర్జీ(రిప్రజెంటేషన్) ఇచ్చే కార్యక్రమంలో రాజధాని గ్రామాలలోని రైతులు , రైతు కూలీలు, మహిళలు పాల్గొనాలని ముప్పాళ్ల పిలపునిచ్చారు. ఆదివారం తుళ్ళూరు రైతు ధర్నా శిబిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధానికి భూములిచ్చిన రైతులందరికీ కౌలు చెల్లిం చాలని, రైతుల రిటనబుల్ ప్లాట్లను అభివృద్ధి చేయాలని, రాజధాని ప్రాంత నిరుపేదలకు రూ.6వేలు పెంచి పింఛను చెల్లించాన్న డిమాండ్లపై సీఆర్డీఏ కమిషనర్‌కు వినతిపత్రం అందజేయస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో తాడికొండ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శ శివ శంకరరావు, కార్యవర్గ సభ్యులు జీవీ.రాజు, దేవునిదయ, షేక్ నాగుల్ మీరావలి పాల్గొన్నారు.

దోచుకొని దాచుకోవటమే వారి ధ్యేయం

తాడికొండ, జనవరి7: రాష్ట్రాన్ని దోచుకోవటం దాచుకోవటమే ధ్యేయంగా వైసీపీ పాలన సాగిస్తుందని రాజధాని ప్రాంత రైతులు, మహిళలు ఆరోపించారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా, రాజధాని రైతులకు మద్దతుగా, బిల్డ్ అమరావతి పేరిట తాడికొండ గ్రామంలో రైతులు, మహిళలు ఆదివారం నిరసనలు వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజధాని అమరావతిని నాశనం చేయాలనే కుట్ర తప్ప, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలనే ఆలోచన లేదన్నారు. రాజధానికి మద్దతు ఇచ్చిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి పంపించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

పాడి రైతులకు చెక్కు అందజేత

తాడికొండ, జనవరి7: తాడికొండ మండలం దామరపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పాడి రైతు పసుపులేటి మీరయ్య కుటుంబానికి సంగం డెయిరీ తరుపున చెక్కులను ఆదివారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ సంగం డెయిరీ అందించే డీవీసీ అభయ పథకంలో చేరిన పాడి రైతులు మరణిస్తే వారికి ఆర్థికసాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. మీరయ్య ఇటీవల మృతి చెందటంతో ఆయన కుటుంబానికి రూ. 50 వేలు చెక్కును, మట్టి ఖర్చుల కింద మరో రూ.10 వేలు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాటి తులసీరామ్, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సాంబశివరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో ఘనంగా యువజనోత్సవాలు

● ప్రారంభించిన యువజన సర్వీసుల ముఖ్యకార్యదర్శి ప్రద్యుమ్న

తాడేపల్లి, జనవరి 7: ఎంటీఎంసీ పరిధిలోని స్థానిక కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఆదివారం రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. యువజన సర్వీసుల ముఖ్యకార్యదర్శి ప్రద్యుమ్న, కేఎల్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ కే.సుబ్బారావులు ముఖ్య అతిథులుగా పాల్గొని యువజన ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత యువతకు సరైన దిశా నిర్దేశం చేయడానికి స్వామి వివేకానంద లాంటి ఆధ్యాత్మిక గురువులు అవసరమన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన యువ బృందాలు వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమన్నారు. రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఆయా యువీ యువకులను ఈ నెల 10న ప్రత్యేక బస్సుల ద్వారా మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే జాతీయ యువజన ఉత్సవాలకు పంపిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జిజ్ఞాస ఫౌండేషన్ డైరెక్టర్ భార్గవ పాల్గొన్నారు.



పీఎస్ ప్రద్యుమ్నను సత్కరిస్తున్న కమిషనర్ శారదాదేవి, డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ




తెనాలిలో ముత్యాల ముగ్గులు తీర్చిదిద్దుతున్న మహిళలు

ఇలపై.. ఇంద్రధనుస్సు

- తెనాలిలో రంగవల్లుల సంబరం
- విజేతలకు గణేష్ యూత్ బహుమతులు
- ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీకి విశేష స్పందన
- విజేతలకు నగదు పురస్కారం.. పట్టుచీర

తెనాలి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఇలపైకి ఇంద్రధనుస్సు దిగి వచ్చిందా అన్నట్లుగా సప్తవర్ణ శోభితంగా.. సంస్కృతి.. సంప్రదాయాలు ఉట్టిపడేలా నారీమణులు ముగ్గులను తీర్చిదిద్దారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు తీర్చిదిద్దిన రంగవల్లులతో తెనాలి పులకించింది. సంక్రాంతిని ప్రతిబింబించే గొబ్బెమ్మలు, చెరుకుగడలు, పాలపొంగులు, హరిదాసుల బొమ్మలు, ధాన్యపు రాశుల తో అలంకరించిన ముగ్గులు చూపరులను కట్టిపడేశాయి. వారం ముందే సంక్రాంతి వచ్చిందా అన్నంత సంబరంగా తెనాలిలో ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు ఆదివారం జరిగాయి. పోటీకి మహిళలు, విద్యార్థినుల నుంచి విశేష స్పందన లభించగా ఆ ప్రాంతంలో ముగ్గుల హరివిల్లు ఆవిష్కృతమైంది. చిట్టిచేతులతో చిన్నారులు.. కొంగు బిగించిన మహిళలు.. రంగవల్లులను తీర్చిదిద్దారు. సందేశాత్మకంగా, సంప్రదాయం ఉట్టిపడేలా.. సంక్రాంతి శోభను ముందస్తుగా కళ్లకు కట్టినట్లుగా ముగ్గులు వేశారు. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంకు ముత్యాల ముగ్గుల పోటీలు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గ సీమ సుకేతన సంయుక్తంగా అంగలకుదురు గణేష్‌యూత్ సౌజన్యంతో ఆదివారం తెనాలిలో ముగ్గుల పోటీ జరిగింది. స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన ముత్యాల ముగ్గులు పోటీలకు విశేష స్పందన లభించింది. పోటీలో పాల్గొనేందుకు తెనాలి పట్టణ వాసులే కాకుండా బాపట్ల, గుంటూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి మహిళలు, యువతులు, విద్యార్థునులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారు వేసిన రంగురంగుల ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి. పదేళ్ల పాప నుంచి డెబ్బై ఏళ్ల వృద్ధుల వరకు ఉత్సాహంగా పోటీలో పాల్గొని ముగ్గులను తీర్చిదిద్దారు.

విజేతలు వీరే..

ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన డి.నాగశ్రీదేవికి రూ.6వేలు నగదు, ద్వితీయ బహుమతి సాధించిన ఎస్.దుర్గాభవానీకి రూ4 వేలు, తృతీయ బహుమతి సాధించిన పి.సాయిచైతన్యకు రూ.3 వేలతో పాటు ముగ్గురు విజేతలకు పట్టుచీరలు అందజేశారు. నాలుగో బహుమతి కింద నలుగురికి, ఐదో బహుమతి కింద 20 మందికి పట్టుచీరలు అందజేశారు. దీంతో పాటు ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులను గణేష్ యూత్ నిర్వాహకులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా వాసిరెడ్డి ప్రియబాంధవి, తాడిబోయిన జ్యోతి, పాటిబండ్ల మహాలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రెండో అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ జె.శ్రీసీత, ఏపీ మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, సభ్యులు కనగాల నాగభూషణం, బొద్దులూరు వేణు, గొల్లపూడి సాయిగిరి, షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.


ప్రథమ బహుమతి పొందిన ముగ్గు (విజేత నాగశ్రీదేవి)


రెండవ బహుమతి పొందిన ముగ్గు (విజేత ఎన్. దుర్గాభవాని)


మూడవ బహుమతి పొందిన ముగ్గు (విజేత పి.సాయిచైతన్య)


ముగ్గులను పరిశీలిస్తున్న మేజిస్ట్రేట్ శ్రీసీత, మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, గణేష్ యూత్ మురళి




ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తున్న 2వ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీసీత, రాజకుమారి, మురళి

- గుంటూరులో రంగవల్లుల సంబరం
- రంగవల్లులతో పులకించిన ఎన్టీఆర్ స్టేడియం
- విజేతలకు శ్రీభ్రమర, వికాస్ హస్పిటల్స్ బహుమతులు
- సంక్రాంతి పండుగకు ముగ్గులతో సరికొత్త రూపం: గల్లా రామచంద్రరావు

గుంటూరు(విద్య), జనవరి 7: వారం ముందే సంక్రాంతి వచ్చిందా అన్నంత సంబరంగా గుంటూరులో ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు జరిగాయి. పోటీకి మహిళలు, విద్యార్థునుల నుంచి విశేష స్పందన లభించగా ఆ ప్రాంతంలో ముగ్గుల హరివిల్లు ఆవిష్కృతమైంది. ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని అతిథులు హర్షం వ్యక్తం చేశారు. సంక్రాంతి విశిష్టతను తెలిపే ముగ్గులతో పాటు నవధాన్యాల విశిష్టతను వివరించే రంగవల్లులు చూపరులను విశేషంగా ఆక ట్టుకున్నాయి. ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంకు ముత్యాల ము గ్గుల పోటీలు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన సంయుక్తంగా శ్రీభ్రమర, వికాస్ హస్పిటల్స్ సౌజన్యంతో ఆదివారం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన పోటీలకు జిల్లా నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో మహిళలు, యువతులు, విద్యార్థునులు హాజరయ్యారు. సంస్కృ తి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులను తీర్చిదిద్దారు. పోటీల నేపథ్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మహిళలు, విద్యార్థినులతో పాటు చిన్నారులు సైతం ముగ్గుల సంబరంలో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. మద్ది సునీత, మద్దుకూరి మధుభారతి, కొత్తపల్లి రాజీవని న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీ భ్రమర, వికాస్ హాస్పిటల్స్ అధినేత గల్లా రామచంద్రరావు మాట్లాడుతూ తెలు గు సంస్కృతి, సంప్ర దాయాలకు ప్రతీకగా నిలిచేది సంక్రాంతి పండుగని, దీనికి సరి కొత్త రూపాన్ని ఇచ్చే ది రంగవల్లులని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాల్ని కొనసాగిస్తూ ఆంధ్రజ్యోతి ఏటా మహిళల్ని ప్రోత్సహించ డానికి ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం హర్షణీ యమన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్‌తరాలకు తెలుగు, సంస్కృతి, సంప్రదాయాలకు నేటి మహిళలు వారధులుగా నిలవాలన్నారువి


ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

విజేతలు వీరే..

ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతిగా రూ.6 వేలు అద్దెపల్లి సునీత గెలుచుకోగా, ద్వితీయ బహుమతిగా రూ.4 వేలు ఏ శాంతి, తృతీయ బహుమతిగా రూ.3 వేలు గ్రంధి సురేఖ అందుకున్నారు. కన్సోలేషన్ బహుమతుల్ని కే చందన, జే శ్రీజ్యోతి, బీ మాధవీలత, ఆర్ గీతాంజలి, ఆర్ నాగలక్ష్మి తదితరులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త సోమేపల్లి శివప్రసాద్, ఆంధ్రజ్యోతి డీజీఎం సూదా రామచంద్రరావు, బ్యూరో ఇన్‌చార్జి గింజుపల్లి భాస్కరావు, ఎడిషన్ ఇన్‌చార్జి సూర్యదేవర సాంబశివరావు, యాడ్ మేనేజర్ ముప్పా సుబ్బారావు, సర్క్యులేషన్ ఇన్‌చార్జి తియ్యగూర విజయ భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రథమ బహుమతి పొందిన ముగ్గు (విజేత అద్దేపల్లి సునీత)


రెండవ బహుమతి పొందిన ముగ్గు (విజేత ఎ.శాంతి)


మూడో బహుమతి పొందిన ముగ్గు (విజేత గ్రంధి సురేఖ)




ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తున్న గల్లా రామచంద్రరావు సోమేపల్లి శివప్రసాద్

నృసింహస్వామి సేవలో లోకేశ్

- మంగళగిరి ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- 20 లక్షల విలువ చేసే ఆభరణాల వితరణ
- పానకాలస్వామి నడక మార్గంలో మెట్ల పూజ
- హాజరైన భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మిణి, దేవాన్ష్

మంగళగిరి సిటీ, జనవరి 7: మంగళగిరిలో ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఎగువ, దిగువ సన్నిధులతోపాటు శివాలయంలో ఆదివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మిణి, తనయుడు దేవాన్ష్‌తో కలిసి లోకేశ్ మంగళాద్రి క్షేత్రాన్ని సందర్శించారు. తూర్పు రాజగోపురం వద్ద దేవస్థానం అధికారులు లోకేశ్ కుటుంబ సభ్యులకు ఘనస్వాగతం పలికారు. శ్రీలక్ష్మీనృసింహస్వామి, శ్రీచెంచులక్ష్మీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి పట్టువస్త్రాలను సమర్పించారు. చెంచులక్ష్మీ అమ్మవారికి బంగారు కిరీటం, రాజ్యలక్ష్మీ అమ్మవారికి బంగారు పంచపాత్ర, ఉద్ధరిణి అందజేశారు. అక్కడి నుంచి కాలినడకన శివాలయం చేరుకుని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివార్లను దర్శించుకున్నారు. స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. గతంలో ఆయన మొక్కుకున్న మొక్కును తీర్చుకునే నిమిత్తం పానకాలస్వామి సన్నిధిని చేరుకునే నడక మార్గంలో లోకేశ్ కుటుంబ సభ్యులతో కలిసి మెట్ల పూజ చేశారు. పానకాల స్వామి సన్నిధిలో పానకాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం రాజ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుని కంఠహారం(నెక్లెస్) సమర్పించారు. స్వామివార్లకు సుమారు 20 లక్షల విలువ చేసే 320 గ్రాముల బంగారు ఆభరణాలను లోకేశ్ కుటుంబ సభ్యులు ఈవో ఎ.రామకోటిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబ ద్ధయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఈవో రామకోటిరెడ్డికి బంగారు ఆభరణాలను అందజేస్తున్న భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మిణి, దేవాన్ష్


ఆలయంలో ప్రజలతో..

రేంజ్‌లో 16 మంది సీఐల బదిలీ

గుంటూరు, జనవరి 7: రేంజ్ పరిధిలో 16 మంది సీఐలను బదిలీ చేస్తూ ఐజీ పాలరాజు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీస్ శాఖలో బదిలీల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఎస్ఐలను బదిలీ చేయగా తాజాగా సీఐలను బదిలీ చేశారు. టీ అశోక్‌కుమార్‌ను చిలకలూరిపేట రూరల్ నుంచి నెల్లూరు వన్ టౌన్‌కు, వీ శ్రీనివాసరెడ్డిని ఒంగోలు రూరల్ సర్కిల్ నుంచి నాయుడుపేటకు, కే నరసింహా రావును నాయుడుపేట నుంచి సంతమాగులూరుకు, బీ ప్రభాకర్‌ను సంతమాగులూరు నుంచి రేంజ్ వీఆర్‌కు, ఏ రాజమోహనరావును చుండూరు సర్కిల్ నుంచి ఒంగోలు రూరల్ సర్కిల్‌కు బదిలీ చేశారు. అదేవిధంగా డీ జగన్మోహనరావును రేంజ్ వీఆర్ నుంచి నాయుడుపేట సర్కిల్‌కు, వై వీర సోమయ్యను నాయుడుపేట సర్కిల్ నుంచి రేంజ్ వీఆర్ గుంటూరుకు, జీ దశరథ రామయ్యను రేంజ్ వీఆర్ నుంచి తెనాలి వన్ టౌన్‌కు, కే చంద్రశేఖర్‌ను తెనాలి వన్ టౌన్ నుంచి రేంజ్ వీఆర్‌కు, ఖాజా అల్తాఫ్‌హుస్సేన్‌ను పొన్నూరు టౌన్ నుంచి నెల్లూరు ఫోర్త్ టౌన్‌కు, బీవీవీ సుబ్బారావు ను నెల్లూరు ఫోర్త్ టౌన్ నుంచి రేంజ్ వీఆర్‌కు, సీ కృష్ణారెడ్డిను కమాండ్ కం ట్రోల్ రూమ్ తిరుపతి నుంచి నరసరా వుపేట వన్ టౌన్‌కు బదిలీ చేశారు. ఏ అశోక్ కుమార్‌ను నరసరావుపేట వన్‌టౌన్ నుంచి పల్నాడు డీసీఆర్బీకు, ఎన్ నరసింహారావును పల్నాడు డీసీఆర్బీ నుంచి రేంజ్ వీఆర్‌కు, యూ శోభన్‌బాబును పల్నాడు ట్రాఫిక్ నుంచి డీటీఆర్‌బీ పల్నా డుకు, టీ విజయకృష్ణను డీటీఆర్‌బీ నుంచి పల్నాడు రేంజ్ వీఆర్‌కు బదిలీ చేశారు.



తుళ్ళూరు రైతు ధర్నా శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు రైతులు

అడ్డగోలు పాలనకు చరమగీతం తప్పదు

- రాజధానికి భూములిస్తే వార్షిక కౌలు ఇవ్వడానికీ ఇష్టపడటం లేదు
- మూడు ముక్కల ఆటతో కాలక్షేపం చేస్తున్న సీఎం జగన్‌రెడ్డి
- 1482వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, జనవరి 7: వైసీపీ అడ్డగోలు పాలనకు చరమగీతం తప్పదని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలు ఆదివారం నాటికి 1482వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుండి వారు మాట్లాడుతూ రాజధాని అమరావతి నిర్మాణం కోసం మూడు పంటలు పండే జీవనాధారమైన భూములిస్తే.. అభివృద్ధి పనులు కొనసాగించకపోగా, వార్షిక కౌలు ఇవ్వటానికి కూడా సీఎం జగన్‌రెడ్డి ఇష్టపడటం లేదన్నారు. జీవనం ఎలా గడవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి భూమలిచ్చామన్నారు. కనుక ప్రభుత్వమే రాజధాని అమరావతి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. నిరుపేదలకు ఇచ్చే పింఛన్ రూ.5వేలుకు పెంచుతామన్న హామీని అమలు చేయాలన్నారు. రాజధాని నిర్మాణ పనులు నిలిపివేయటంతో ఉపాధిలేక కూలీలు వలసపోతున్నారని చెప్పారు. హైకోర్టు తీర్పు ప్రకారం అమరావతి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. అలాగే రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటించాలన్నారు. సీఎం జగన్‌రెడ్డి ఆడుతున్న మూడు రాజధానుల ఆటను రద్దు చేసుకోవాలన్నారు. ఒక రాజధాని అభివృద్ధి పనులు కొనసాగించటానికే దిక్కులేదు కానీ.. మూడు ఎలా కడతారని ప్రశ్నించారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలలో ఆందోళనలు కొనసాగుతున్నాయి.

ఎంట్రీ పాసుపై లక్కీడీప్ ముద్ర



వైఎస్ఆర్ సంక్రాంతి సంబరాల ఎంట్రీ పాసుపై లక్కీడీప్ అని ఉన్న దృశ్యం

సత్తెనపల్లి, జనవరి 7: రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సంక్రాంతి సంబరాల పేరుతో చట్ట విరుద్ధమైన లాటరీ టిక్కెట్ అమ్మకాలను నియోజకవర్గంలో చేయిస్తున్నారని టీడీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుపేదలకు, వృద్ధులకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌లో రూ.వంద వలంటీర్లు ఎంట్రీ పాసుకు కట్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం లాటరీ టిక్కెట్ల అమ్మకం జరిపినందుకు న్యాయస్థానం ఆదేశాల మేరకు అంబటిపై క్రిమినల్ కేసు నమోదైందన్నారు. అయినా మంత్రి తన పద్ధతిని మార్చుకోలేదని, ఈ సంవత్సరం ఎంట్రీ పాసు పేరుతో రసీదులో లక్కీడీప్ అని ఉందన్నారు.

ఫ్లెక్సీలను చించేసి వైసీపీ వీరంగం

- భారీగా రోడ్లపైకి వచ్చిన టీడీపీ నాయకులు
- డీఎస్పీ మురళీకృష్ణకు ఫిర్యాదు



డీఎస్పీ మురళీకృష్ణకు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నాయకులు



మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఫ్లెక్సీలను చించివేసిన దృశ్యం

రాజ్యలక్ష్మీ థియేటర్ వద్ద భారీఫ్లెక్సీని చించివేసిన వైసీపీ నాయకులు

రేపల్లె, జనవరి 7: ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను వైసీపీ అల్లరిమూకలు ఆదివారం మధ్యాహ్నం ఇష్టమొచ్చినట్లుగా చించివేసి బూతులు తిడుతూ అల్లర్లు సృష్టించారు. దీంతో ఒక్కసారి పట్టణం అంతా ఉలిక్కిపడింది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్, రాజ్యలక్ష్మీ సెంటర్‌లకు వచ్చి పరిస్థితిని అదుపు చేశారు. ఫ్లెక్సీల చించివేత విషయం టీడీపీ నాయకులకు తెలియటంతో వందలాదిమంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు రోడ్లపైకి చేరుకుని చించిన ఫ్లెక్సీలను పరిశీలించారు. పట్టపగలే అధికార పార్టీ నాయకుల ఆదేశాలతో మా ఫ్లెక్సీలు చించివేశారంటూ టీడీపీ నాయకులు ఆరోపించారు. రేపల్లె నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం నెలకొనివుంటే అల్లర్లు సృష్టించేందుకు వైసీపీ నాయకులు కుట్ర పన్నుతున్నారని పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని లక్షలాది రూపాయలు వెచ్చించి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకుంటే ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే ధోరణితో వైసీపీ నాయకులు ఫ్లెక్సీలను చించి ఇష్టమొచ్చినట్లుగా బూతులు తిట్టటం ఎంతవరకు సమంజసమని పోలీసుల ముందు టీడీపీ నాయకులు వాపోయారు. ఆదివారం మధ్యాహ్నం ఐదు ద్విచక్రవాహనాలపై వైసీపీ నాయకులు ఆళ్ళ రాజ్‌పాల్, ఆకిశెట్టి నాగరాజు, చిత్రాల ఓబేదు, అల్లంశెట్టి శ్రీనివాసరావు, అవనిగడ్డ శ్రీను, సన్ని, అమర్తలూరి కిరణ్‌కుమార్ అనే వ్యక్తులు ఫ్లెక్సీలను చించివేసి బూతులు తిట్టి వీరంగం చేశారని, తక్షణమే వీరిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డీఎస్పీ మురళీకృష్ణకు ఫిర్యాదు చేశారు. దీనిపై డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ ఫ్లెక్సీలు చించినవారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదు అందించినవారిలో టీడీపీ నాయకులు తాతా ఏడుకొండలు, యరగళ్ళ ధర్మతేజ, పడమటి సాంబశివరావు, గుర్రం మురహరిరావు, కేసన రామకృష్ణ, మద్దుల అంకాలు తదితరులు ఉన్నారు.

ఎస్మా ప్రయోగంతో జగన్ పతనం మొదలు

- వ్యవసాయ కార్మికసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్



మాట్లాడుతున్న బీ వెంకట్, పక్కన ఈమని అప్పారావు తదితరులు

గుంటూరు(తూర్పు), జనవరి 7: అంగన్‌వాడీల్లో ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలే ఉన్నారని, వీరిపై ఎస్మా ప్రయోగించడం ద్వారా సామాజిక న్యాయం పదానికి జగన్ చెల్లుచీటీ ఇచ్చినట్టేనని వ్యవసాయ కార్మికసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. ఆదివారం స్థానిక బ్రాడీపేట సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళలపై ఎస్మా ప్రయోగిస్తానన్న ఏకైక సీఎం జగన్ ఒక్కరే అని ఎద్దేవాచేశారు. ఎన్నికల ముందు ఇంత మొండిగా వ్యవహరిస్తున్నారంటే ఆయన ఓటమిని ఆయనే కొని తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. ఎస్మా జీవో ప్రయోగంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జగన్ చూపుతున్నది కపటప్రేమేనని స్పష్టమవుతోందన్నారు. రైతులకు, కౌలు రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని పరిరక్షించుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిరసనల్లో భాగంగా ఈనెల 15 వరకు జనజాగరణ సదస్సులు, 26న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీలు, వ్యవసాయ రంగ సమస్యలపై ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా అన్ని మండల, జిల్లా కేంద్రాల్లో కార్మికులతో ర్యాలీలు, సదస్సులు, గ్రామీణ బంద్‌లు నిర్వహించనున్నట్టు తెలిపారు. 2024 ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ప్రజలను చైతన్యవంతం చేసేందుకు వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో బీజేపీతో అంటకాగుతున్న వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రదాల సుబ్బారావు, జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

6 వేల దొంగ ఓట్లు చేర్చుకున్న బొల్లా

- ఆధారాలతో నిరూపించేందుకు సిద్ధం
- అభివృద్ధి పేరుతో మున్సిపాలిటీ నిధులు గంగపాలు
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ

వినుకొండ, జనవరి 7: దొంగ ఓట్లు చేర్చుకున్న బొల్లాకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధిచెప్పాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో టీడీపీ మద్దతుదారుల ఓట్లను తొలగించి డబుల్ ఎంట్రీ ద్వారా 6వేల ఓట్లను గ్రామాల్లో లేనివారి ఓట్లు చేర్చుకున్నారన్నారు. ఫారం-7 ద్వారా ఆధారాలతో ఫిర్యాదు చేసినా అధికారపార్టీ ఒత్తిళ్లతో ఏం చేయలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారన్నారు. గ్రామాల్లో 4వేల బెల్టుషాపుల ద్వారా క్వార్టర్‌కు రూ.50 చొప్పున బొల్లా ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. అవినీతిని ఎత్తిచూపుతున్న ప్రజాసంఘాలను హేళనగా మాట్లాడటం తగదన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బొల్లా వసూళ్లు చేస్తున్నారన్నారు. అభివృద్ధి పేరుతో తన భూముల చుట్టూ మున్సిపల్ నిధులు కేటాయించి రోడ్లు వేసుకున్న ఘనత బొల్లాకే దక్కిందన్నారు. అంగన్‌వాడీలు వినతిపత్రం ఇవ్వడానికి వస్తే వారిపై దుర్భాషలు, ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలను చులకన చేసి మాట్లాడటం తగదన్నారు. గత ఎన్నికల్లో హామీలు ఇచ్చిన వరికపూడిశెల, తంగిరాల ప్రాజెక్టులు ఏమయ్యాయని, ఎన్నికల ముందు శంకుస్థాపన తప్ప ఒక్క ఇటుక కూడా పేర్చలేదన్నారు. పట్టణంతో పాటు రూరల్‌మండలాల్లో ప్రజల దాహార్తిని తీర్చడానికి పైపులైన్ నిర్మాణం కోసం రూ.250 కోట్ల నిధులు తెస్తే పనులు ప్రారంభించిన దాఖలాలు లేవన్నారు. అనంతరం పద్మావతి యూనివర్శిటీలో ఓఎస్‌డీగా పనిచేసి పదవీ విరమణ పొందిన డాక్టర్ పారా లక్ష్మయ్యను ఈ సందర్భంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు జీవీ తెలిపారు. త్వరలో చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు లక్ష్మయ్య తెలిపారు. కార్యక్రమంలో పి.వి.సురేష్, గోవిందరాజులు, ఆయాబ్‌ఖాన్, కోటానాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ క్వారీయింగ్ అడ్డుకున్న టీడీపీ నాయకులు



నదీ తీరంలో గ్రావెల్ తవ్వకాలు జరిపిన ప్రదేశం

అమరావతి, జనవరి 7: నదీతీరంలో అక్రమంగా గ్రావెల్ క్వారీయింగ్ చేసి రహదారులకు తరలిస్తున్న సమాచారం తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకులు క్వారీయింగ్ ప్రదేశానికి వెళ్లి అడ్డుకున్న సంఘటన ఆదివారం జరిగింది. స్థానిక వైసీపీ నాయకులు పెద్దింటమ్మ ఆలయం సమీపంలో నదిలో నీటి ప్రవాహం చెంత ఎక్స్‌కవేటర్‌తో గ్రావెల్‌ను క్వారీయింగ్ చేసి బయటకు తరలిస్తున్నారు. గ్రావెల్ క్వారీయింగ్ సమాచారంతో ఆ ప్రదేశానికి వెళ్లిన టీడీపీ నాయకులు వాహనాలు తిరగకుండా రోడ్డుపై అడ్డుగా బైటాయించారు. గ్రావెల్ అక్రమ క్వారీయింగ్ జరుగుతోందని పోలీసు అధికారికి చెప్పినప్పటికీ స్పందించలేదని, అందుకే తాము రహదారిపై బైటాయించామని టీడీపీ నాయకులు తెలిపారు. అనంతరం సీఐ బ్రహ్మం ఆదేశాల మేరకు ఎస్ఐ నాగేంద్ర క్వారీయింగ్ ప్రదేశానికి వెళ్లి టీడీపీ నాయకులను పంపించి వేశారు. టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో క్వారీయింగ్ కూడా నిలిచిపోయింది. ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్లను, డ్రైవర్‌లు అక్కడ నుంచి తీసుకువెళ్లారు.

రేపటి నుంచి ఎంపీఎల్ క్రికెట్ లీగ్ పోటీలు

- లోకేశ్ జన్మదినం సందర్భంగా టోర్నీ నిర్వహణ
- విజేతగా నిలిచిన జట్టుకు రూ.2 లక్షల బహుమతి
- మొదటి విడత డ్రా తీసిన టీడీపీ నేతలు



డ్రా తీస్తున్న అబద్దయ్య, జానకీదేవి తదితరులు

మంగళగిరి సిటీ, జనవరి 7: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా ఈ నెల 23వ తేదీన మంగళగిరి ప్రీమియర్ లీగ్ పేరిట క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నారు. మంగళగిరి పట్టణ పరిధిలో జాతీయ రహదారి వెంబడి వున్న నారా లోకేశ్ క్రీడా ప్రాంగణం (బోగి ఎస్టేట్స్)లో ఈ నెల 9 నుంచి 28వ తేదీ వరకు ఈ టోర్నీ జరుగుతుంది. పోటీల్లో పాల్గొనేందుకు మంగళగిరి నియోజకవర్గం నుంచి వంద జట్లు తమ పేర్లు నమోదు చేసుకున్నాయి. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ఆదివారం మొదటి విడత డ్రా తీసి పోటీ పడే జట్ల వివరాలను వెల్లడించారు. విజేతగా నిలిచిన జట్టుకు ప్రథమ బహుమతిగా రూ.రెండు లక్షలను తెలుగు మహిళ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మాలపాటి పుల్లయ్య చౌదరి, ద్వితీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.లక్షను టీడీపీ నేత ఇట్టా పెంచలయ్య, తృతీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.50వేలను ఎర్రబాలెం టీడీపీ గ్రామకమిటీ ఆర్థిక సహకారంతో అందించనున్నట్లు టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య తెలిపారు. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కింద రూ.2వేలు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద రూ.పది వేలు, బెస్ట్ బ్యాటర్, బెస్ట్ బౌలర్‌కు రూ.5వేల చొప్పున తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ సహకారంతో అందిస్తామన్నారు. క్రీడాకారులకు టీషర్టులను టీడీపీ ఎంపవర్‌మెంట్ సెంటరు తరఫున అందిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో లోకేశ్ మంగళగిరి, తాడేపల్లి పట్టణాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుచేసి వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, స్పాన్సర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

యువత అవకాశాలను అందిపుచ్చుకుని రాణించాలి

- విశ్రాంత ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్
- కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ఉపకారవేతనాల పంపిణీ



ఉపకార వేతనాలు అందజేస్తున్న నిమ్మగడ్డ రమేష్‌కుమార్ తదితరులు

గుంటూరు(విద్య), జనవరి 7: యువత చదువును ఒక అస్త్రంగా భావించి అవకాశాలను అందిపుచ్చుకుని స్వయకృషితో ఎదగాలని విశ్రాంత ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక కేఎల్‌పీ స్కూల్‌లో కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రమేష్‌కుమార్ మాట్లాడారు. పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమేనని చెప్పారు. ప్రతిభతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య, అధ్యక్షుడు పాలడుగు లక్ష్మణరావు, పుట్టగుంట వేణుగోపాలరావు, డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, నామినేని కోటేశ్వరరావు, జాస్తి కృష్ణకుమారి, మద్దినేని గోపాలకృష్ణ, కావూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 299మంది విద్యార్థులకు రూ.17వేల చొప్పున మొత్తం రూ.49లక్షల ఉపకారవేతనాలు అందజేశారు

వైసీపీలో మాలల వ్యతిరేకతా రాగం

- కార్యాచరణపై గుంటూరులో సమావేశం
- బలసాని కిరణ్‌కుమార్‌ను సమన్వయకర్తగా నియమించడంపై చర్చ
- తమకు స్పష్టమైన హామీ ఇచ్చినవారికే మద్దతు
- ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన మాల సంఘం నాయకులు



గుంటూరులో జరిగిన సమావేశానికి హాజరైన మాల సంఘం నాయకులు

ప్రత్తిపాడు, జనవరి 7: ప్రత్తిపాడు నియోజకవర్గంలో మాల సామాజిక వర్గం నుండి వైసీపీకి వ్యతిరేక పవనాలు మొదలయ్యాయి. తొలిసారి వైసీపీలో ఉన్న మాల సంఘం నాయకులు సమావేశమై తమ భవిష్యత్తుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించే పనిలో ఉన్నారు. వైసీపీకి బలంగా ఉన్న ఆ సామాజిక వర్గం ప్రత్తిపాడు నియోజకవర్గంలో తొలిసారి బలసాని కిరణ్ కుమార్‌కు వ్యతిరేకంగా గళం విప్పింది. గుంటూరు జడ్పీ సమావేశ మందిరంలో మాల సంఘం నాయకులు ఆదివారం సమావేశమయ్యారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎక్కువ శాతం ఓట్లు ఉన్న తమ సామాజిక వర్గానికి కాకుండా మాదిగ సామాజికవర్గానికి చెందిన బలసాని కిరణ్‌కుమార్‌ను సమన్వయకర్తగా నియమించడంపైనే ఇక్కడ చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో ప్రత్తిపాడుకు చెందిన ప్రజాప్రతినిధులు కీలకంగా వ్యవహరించినట్టు తెలుస్తుంది. సమన్వయకర్తగా కిరణ్‌కుమార్‌ను నియమించిన నాటి నుండి మాలలను దూరం పెడుతూ వస్తున్నారనే వాదన ఆ వర్గం నుండి బలంగా వినిపిస్తోంది. ఆయన వద్ద మాదిగలకే ప్రాధాన్యత ఉంటుందని, మాలలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రత్తిపాడు పంచాయతీ పరిధిలోని రావిపాటివారిపాలెంలో కమ్యూనిటీ స్థలంలో నివాసం ఉంటున్న మాల సామాజిక వర్గంకు చెందిన గృహాలను కూల్చివేసే విషయంలో బలసాని పాత్ర ఉందనే అనుమానాలు కూడా ఆ వర్గం నుండి వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో 45 వేల ఓట్లు ఉన్న తమకు ఏ పార్టీ ప్రాధాన్యత ఇస్తే వారికి మొగ్గు చూపేందుకు వీరు సిద్ధమయినట్టు తెలిసింది. మాలల వ్యతిరేక రాగంతో ప్రత్తిపాడు వైసీపీలో ఒక్కసారిగా వణుకు మొదలైంది. ప్రత్తిపాడు ఎంపీపీ భర్త చెంచు రామారావుతో పాటు సీనియర్ వైసీపీ నాయకుడు వాడపల్లి ఫ్రాన్సిస్, నడింపాలెం ఎంపీటీసీ వాసిమళ్ల మాణిక్యరావు, మాజీ ఎంపీటీసీ భాగ్యారావు, మామిడి అశోక్, తుమ్మలపాలెం ఎంపీటీసీ భర్త ఏసోబు, కొండేపాడు వైస్ ప్రసిడెంట్ మేరిబాబు, నేలపాటి అనిల్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరు కావడం వైసీపీ నాయకులను కలవరపాటుకు గురి చేసింది.

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కి మళ్లీ విరిగిన స్ప్రింగ్

- రెండు రోజులుగా గంటల తరబడి రీషెడ్యూల్

గుంటూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కి మళ్లీ ప్రైమరీ స్ప్రింగ్ విరిగింది. ఈ నెల 5వ తేదీన రాత్రి మెయింటెనెన్స్‌కి వెళ్లినప్పుడు సాంకేతిక సమస్యని గుర్తించి సరిచేయడానికి సమయం తీసుకున్నారు. దాంతో శనివారం ఈ నెల 6వ తేదీన 4.15 గంటల పాటు రీషెడ్యూల్ చేసి నెంబరు.20701 సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్‌ని నడిపారు. ఇది తిరుపతికి చేరుకోవడానికి ఆలస్యం కావడంతో తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయలుదేరాల్సిన నెంబరు.20702 వందేభారత్‌ని 4.30గంటల పాటు రీషెడ్యూల్ చేశారు. దాని ప్రభావం ఆదివారం కూడా కనిపించింది. ఆదివారం 2 గంటల 45 నిమిషాలు సికింద్రాబాద్ వైపున, 2 గంటలు తిరుపతి వైపున రీషెడ్యూల్ చేశారు. సోమవారం కూడా కనీసం గంట నుంచి గంటన్నర ఆలస్యంగా ఈ రైలు రీషెడ్యూల్ జరిగే అవకాశం ఉంది. మంగళవారం వందేభారత్ సర్వీసు ఉండదు కాబట్టి బుధవారం నుంచి షెడ్యూల్ ప్రకారం నడిచే అవకాశం ఉన్నది.

క్యాటరింగ్ సర్వీసులో సమస్యలు

వందేభారత్ రైలు సికింద్రాబాద్‌లో ఎక్కితే ఆ రైలు గుంటూరుకు చేరుకొనేలోపు బుకింగ్ చేసుకొన్న వారికి అల్పాహారం అందిస్తారు. ఒంగోలు తర్వాత మధ్యాహ్న భోజనం ఇస్తారు. అలానే తిరుపతి నుంచి సికింద్రాబాద్ వచ్చే రైలులో ఒంగోలు వరకు స్నాక్స్, గుంటూరు నుంచి రాత్రి భోజనం ఇస్తారు. రీషెడ్యూల్ కారణంగా వీటిని సకాలంలో అందించలేని పరిస్థితి తలెత్తుతున్నది. భోజన సమయంలో స్నాక్స్ ఇస్తున్నారు. దీనిపై ప్రయాణీకులు తీవ్ర అసంతృప్తికి గురౌతున్నారు.


అర్ధరాత్రి దాటాక గమ్యస్థానానికి చేరుకొంటుండటంతో...

తిరుపతి నుంచి వచ్చే వందేభారత్ రీషెడ్యూల్ చేయడం వలన ఈ రైలు సికింద్రాబాద్ చేరుకొనేసరికి అర్ధరాత్రి దాటి ఒక్కోసారి మరునటి రోజు వేకువజాము అవుతోంది. దీంతో అక్కడ దిగిన వారికి తగిన రవాణా సదుపాయాలు లేక స్టేషన్‌లోనే ఉదయం వరకు నిరీక్షించాల్సిన పరిస్థితి. ఈ రైలులో ఉండే చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లు పూర్తిగా సిట్టింగ్ శ్రేణికి చెందినవి. పగలు ప్రయాణం దృష్టిలో పెట్టుకొని రూపొందించినవి. అలాంటిది ఇప్పుడు రీషెడ్యూల్ కారణంగా రాత్రి వేళ ఎక్కువగా ప్రయాణిస్తుండటంతో ఎక్కువసేపు కూర్చోలేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

అనుమానంతోనే అంతమొందించాడు..

పిడుగురాళ్ల, జనవరి 7: అనుమానంతో మహిళను హత్య చేసిన సంఘటన మండలంలోని పాతగణేషునిపాడు గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. గురజాల డీఎస్పీ పల్లంరాజు కథనం మేరకు... పిడుగురాళ్ల పట్టణానికి చెందిన వజ్రగిరి పాపులమ్మ అలియాస్ జ్యోతి(35) భర్త మూడు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. మండలంలోని పాతగణేషునిపాడు గ్రామానికి చెందిన డికొండ కిరణ్‌కుమార్ పిడుగురాళ్లలోని కార్తికేయ హోటల్లో వంట మాస్టార్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కిరణ్ కుమార్ భార్య నాలుగు సంవత్సరాల క్రితం చనిపోయింది. భర్త చనిపోయిన పాపులమ్మ జీవనోపాధి నిమిత్తం కార్తికేయ హోటల్లో పనిచేస్తుండేది. ఆ సమయంలో ఇరువురి మధ్య పరిచయం ఏర్పడి సహజీవనం చేస్తున్నారు. అంతకుముందే పాపులమ్మకు నాగరాజు అనే అతనితో పరిచయం ఉంది. అయితే ఇకనుండి తనకు, నాగరాజుకు ఏలాంటి సంబంధం లేదని కిరణ్‌కుమార్‌కు జ్యోతి చెప్పింది. కానీ కిరణ్‌కుమార్ పాపులమ్మపై అనుమానం పెంచుకున్నాడు. నాగరాజుతో పాపులమ్మ మరలా ఫోన్లో మాట్లాడుతోందని, నాగరాజు, పాపులమ్మ ఇంటికి వచ్చి వెళ్తున్నాడనే అనుమానంతో ఇరువురి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 6వ తేదీ మధాహ్నం 3గంటలకు పాపులమ్మ పాతగణేషునిపాడు గ్రామంలోని కిరణ్‌కుమార్ ఇంటికి వచ్చింది. ఇరువురి మధ్య నాగరాజు విషయంపై గొడవ జరుగుతుండగా సుమారు 7గంటల సమయంలో కిరణ్‌కుమార్ అక్కడే ఉన్న రోకలిబండతో పాపులమ్మ తలమీద బలంగా కొట్టి చంపివేసి పారిపోయాడు. ఈ సంఘటనపై బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాల్వలో పడిన 108 వాహనం



కాల్వలో పడిన 108 వాహనం

అమృతలూరు, జనవరి 7: రోగిని వైద్యశాలకు తీసుకువెళుతున్న 108 వాహనం కాల్వలో పడిన సంఘటన ఆదివారం జరిగింది. నిజాంపట్నం మండలం గోకర్ణమఠం గ్రామానికి చెందిన బర్రి నరసింహారావు నిజాంపట్నం వైద్యశాలకు చికిత్స నిమిత్తం వెళ్లాడు. అక్కడ పరిశీలించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు సిఫార్సు చేశారు. ఈ క్రమంలో నరసింహారావును 108లో తెనాలి వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మండలంలోని పెదపూడి వంతెన వద్ద దట్టమైన మంచు వల్ల రోడ్డు సరిగా కనపడక కృష్ణ పశ్చిమ డెల్టా పశ్చిమ మధ్య కాల్వలో పడింది. ఈ ఘటనలో రోగితోపాటు ఉన్న కుటుంబసభ్యులకు చిన్నపాటి గాయాలయ్యాయి. అంబులెన్స్ టెక్నీషియన్ దున్న సురేష్‌కు పక్కటెముకలు గాయపడినట్లు స్థానికులు తెలిపారు. ఈ స్థలంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అర్‌అండ్‌బీ అధికారులకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్త పరుస్తున్నారు. ఈ ప్రదేశంలో రెయిలింగ్‌తోపాటు పటిష్టంగా ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుచున్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి



దేవీబాయి మృతదేహం

కారంపూడి, జనవరి 7: వివాహిత అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన మండంలోని హనుమాపురంతండాలో శనివారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన బర్మానాయక్, దేవీబాయి(30)లు దంపతులు. వీరు రాత్రి పొలానికి కాపలా నిమిత్తం వెళ్లారు. తెల్లారేసరికి దేవీబాయి పొలంలో విగతజీవిగా కనిపించింది. కాగా మృతురాలి తండ్రి బాబానాయక్ తన కుమార్తెను అల్లుడే హత్య చేశారని ఆరోపిస్తున్నారు. బర్మానాయక్ మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని, ఈ క్రమంలో భార్యాభర్తలకు ఘర్షణ జరగడంతో దేవీబాయిని బర్మానాయక్ హత్య చేశాడని గ్రామంలో చర్చించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జయకుమార్ చెప్పారు. మృతురాలికి కుమార్తె, ఇరువురు కుమారులు ఉన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.65
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	83, 98, 105
చికెన్ విత్ స్కిన్	170.00
చికెన్ స్కిన్ లెస్	180.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళల భావాలు ఇలా..



కళను ప్రదర్శనకు అద్భుత అవకాశం..

మహిళల్లో అంతర్లీనంగా ఉన్న కళా నైపుణ్యానికి ముగ్గులు ఓ దర్పణంగా నిలుస్తాయి. సంక్రాంతి పర్వదినం రోజుల్లో సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేది మన ఇంటి ముందు వేసే ముగ్గులే. నేడు అపార్టుమెంట్ సంస్కృతిలో ముగ్గులు కనుమరుగయ్యే దశలో ఉన్నాయి. ఈనేపథ్యంలో ఇటువంటి పోటీలో యువతులు, మహిళలకు నూతన ఉత్సాహన్ని ఇస్తాయి. అందుకే ఏటా ఈ పోటీల్లో క్రమం తప్పకుండా పాల్గొంటున్నాను.

\- అద్దెపల్లి సునీత, ప్రథమ బహుమతి విజేత



సంప్రదాయాల్ని నేటి తరం వారికి నేర్పించాలి...

ముగ్గులు వేయడంలో శాస్త్రీయంగా అనేక ఉపయోగాలు మిళితమై ఉంటాయి. ఇంటి ముందు కళ్లాపి చల్లి, ముగ్గు వేయడం గ్రామీణ సంస్కృతిలో ఓ అలవాటు. దాని వలన అనేక రకాల వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి. అంతేకాదు మహిళలకు ఇదొక ఇదో వ్యాయామం కూడా. ఈ విషయాలు నేటి తరం బాలికలు, యువతులకు తెలియజేసి సంస్కృతి, సంప్రదాయాల్లో దిగివున్న ఆరోగ్య రహస్యాలను తెలియపర్చాలి.

\- ఏ.శాంతి, ద్వితీయ బహుమతి విజేత



ప్రోత్సాహం అందించడం హర్షణీయం..

మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహించడం అభినందనీయం. తెలుగు లోగిళ్ళలో పెద్ద పండుగ సంక్రాంతి. దానికి మరింత వైభవాన్ని తీసుకువచ్చేది రంగవల్లులే. ఇటువంటి సంప్రదాయాన్ని తెలుగు జాతి ఉన్నంత వరకు కొనసాగించాలి. అప్పుడే సంస్కృతి, సంప్రదాయాలు భావి తరాలు నేర్చుకుంటాయి.

\- గ్రంధి సురేఖ, తృతీయ బహుమతి విజేత

సంక్రాంతి వెలుగులు..
రంగవల్లులు

- సంస్కృతి, సంప్రదాయాలు కలకాలం కొనసాగాలి
- విజయవంతంగా ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు
- విజేతలకు బహుమతులు అందజేత

గుంటూరు(విద్య),జనవరి 7: ఆధునికయుగంలో టెక్నాలజీతో ఎన్ని మార్పులు వచ్చినా మన మూలాల్ని విస్మరించకూడదు. సంక్రాంతి నెలలో ఇంటి ముందు రంగురంగుల మేళవింపుతో వేసే ముగ్గ మనోహరమైన రంగవల్లులు ఆ ఇంటికే అందాన్ని ఇస్తాయి. ఆ కళా వైభవమే వేరు. అపార్టమెంట్ సంస్కృతిలో కూడా సంస్కృతి, సంప్రదాయాలు పూర్వవైభవం తీసుకురావచ్చు. ఉన్న అవకాశాలతో పాటు 'ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే ఇటువంటి ముగ్గుల పోటీలు యువతుల్లో మరింత ఉత్సాహన్ని పెంచుతాయి. సంస్కృతి, సంప్రదాయాల్ని తెలియజేయడంతోపాటు రేపటితరానికి వారధులుగా నిలుస్తాయి' మహిళలు హర్షం వ్యక్తంచేశారు. ఆదివారం స్థానిక లక్ష్మీపురం ఎన్టీఆర్ స్టేడియంలో కెనరా బ్యాంకు, ఏబీఎన్- ఆంధ్రజ్యోతి సంయుక్త ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు నగరం నుంచే కాకుండా గుంటూరు రూరల్ ప్రాంతాల నుంచి సైతం మహిళలు విచ్చేసి ముగ్గులను వేశారు. 'తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి.. ఆ సంక్రాంతికి వెలుగులు నింపేది రంగవల్లులే (ముగ్గులు), అవి మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని వక్తలు తెలిపారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

సమగ్ర పరిశీలన తర్వాతే విజేతలుగా ఎంపిక..

ముగ్గుల్ని అన్ని కోణాల్లో పరిశీలించిన తర్వాతే విజేతల్ని ఎంపిక చేస్తామని న్యాయనిర్ణేతలు మద్ది సునీత, మద్దుకూరి మధుభారతి, కొత్తపల్లి రాజీవని స్పష్టం చేశారు. సంక్రాంతి కాన్సెప్ట్, ముగ్గులో చుక్కలు, వాటిని అందంగా తీర్చిదిద్దిన విధానం, రంగుల కలయిక వంటి విషయాలను న్యాయనిర్ణేతలు పరిశీలిస్తారన్నారు. బహుమతులు రానివారు నిరాశచెందాల్సిన అవసరంలేదని, అందరూ తమదైన నైపుణ్యాలను ప్రదర్శించారన్నారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వికాస్ హాస్పిటల్ వైద్యులు

వికాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం..

ముగ్గుల పోటీల సందర్భంగా కలెక్టర్ కార్యాలయం రోడ్డులోని వికాస్ హాస్పిటల్స్ వారు ఎన్టీఆర్‌స్టేడియంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు పాల్గొని బీపీ, షుగర్, బరువు పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడేవారికి సూచనలు, సలహాలు అందజేశారు. పోటీలకు హాజరైన మహిళలు, వారి బంధువులు, పిల్లలు, పోటీలను తిలకించడానికి వచ్చిన నగర ప్రజలు వైద్యశిబిరాన్ని సద్వినియోగించుకున్నారు.

ఉద్యమంతోనే సమస్యల పరిష్కారం

● 27వ రోజుకు అంగన్‌వాడీల నిరసన దీక్షలు

గుంటూరు(తూర్పు),జనవరి7: ఉద్యమంతోనే తమ సమస్యలు పరిష్కారమవుతాయని, తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేవరకు సమ్మెవిరమించే ప్రసక్తే లేదని అంగన్‌వాడీ సంఘ నేతలు స్పషం చేశారు. సోమవారం నుంచి విధుల్లోకి రావాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడంపై అంగన్‌వాడీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 27 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పుడు ఎస్మాతో బెదిరింపులకు దిగడం దారుణమన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి టీ.రాధ, దీప్తిమనోజ, అంగన్‌వాడీలు నాగమణీ, రమాదేవి, కుమారి, రోజమ్మ, మస్తానీ, పంకజాక్షి తదితరులు పాల్గొన్నారు.

19వ రోజుకు సమగ్రశిక్ష ఉద్యోగుల నిరసన

గుంటూరు(తూర్పు), జనవరి7: సీఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు సమాన పనికి సమాన వేతనం, ఇతర సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని సమగ్ర శిక్షా గుంటూరు జిల్లా జేఏసీ నేతలు స్పష్టం చేశారు. ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఉద్యోగుల సమ్మె ఆదివారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. ధర్నాను ఉద్దేశించి సమగ్రశిక్షా ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షులు బీ.లక్ష్మణరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాష్, అబ్దుల్‌రెహమాన్, ఎం.గంగయ్య, కె.కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ డిమాండ్లను పరిష్కరించడం మినహా మరొకమార్గం ప్రభుత్వానికి లేదని, హామీలు నెరవేర్చేవరకు పోరాటాన్ని విరమించేది లేదని స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు చంద్ర, చలపతి, సుభాని, సుజీత్ తదితరులు పాల్గొన్నారు.

టిట్కో ఇళ్ల పట్టాల పంపిణీ పూర్తి చేయాలి

గుంటూరు(కార్పొరేషన్), జనవరి 7 : టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీని వేగంగా పూర్తిచేయాలని నగర కమిషనర్ కీర్తిచేకూరి ఆదేశించారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 12 నాటికి పూర్తిస్థాయిలో లబ్ధిదారులందరికీ పట్టాలు అందిస్తామని తెలిపారు. అడవితక్కెళ్లపాడులోని టిడ్కో గృహ సముదాయంలో 10 బ్లాక్ ల్లో లబ్దిదారులకు పట్టాలు, ప్లాట్ తాళాలు అందిచారు. మంగళవారం నుంచి 365, 425 చదరపు అడుగుల ప్లాట్ ు బ్లాక్‌ల వారీగా అప్పగించడం చేస్తామన్నారు. పట్టాలు పొందిన లబ్దిదారులు తగిన వివరాలతో విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకుంటే విద్యుత్ కనెక్షన్ పొందవచ్చని తెలిపారు. టిడ్కో ఇళ్లు మంజూరై, పట్టా రాని వారు అడవితక్కెళ్లపాడులోని టిడ్కో గృహ సముదాయంలో జీఎంసీ, టిడ్కో అధికారులు అందుబాటులో ఉంటారని, వారిని కలిసి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, టిడ్కో ఎస్ఈ. చిన్న కోటేశ్వరరావు, ఈ.ఈ. ప్రసాద్, జీఎంసీ మేనేజర్ పాల్గొన్నారు.

ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

గుంటూరు, జనవరి 7: ఓటు అనే ఆయుధంతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం జనసేన పార్టీ నగర సంయుక్త కార్యదర్శి కొత్తకోట ప్రసాద్ ఆధ్వర్యంలో 32వ డివిజన్ బ్రాడీపేట 1/18లో జరిగిన ఓటరు నమోదు శిబిరంలో ఆయన ప్రసంగించారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని గాదె కోరారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఓటు ప్రాముఖ్యత వివరిస్తున్నట్లు తెలిపారు. జనసేన నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేష్ మాట్లాడుతూ అధికార వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకోవడంతో టీడీపీ, జనసేన సానుభూతిపరుల ఓట్లు అక్రమంగా తొలగిస్తున్నట్లు విమర్శించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అడపా మాణిక్యాలరావు, నారదాసు ప్రసాద్, చట్టాల త్రినాద్, మధులాల్, చెన్నం శ్రీకాంత్, కదిరి సంజీవి, చింతకాయల శివ, చందు శ్రీనివాసరావు, గడ్డం చిరంజీవి, బొడ్డుపల్లి రాధాకష్ణమూర్తి, నల్లిబోయిన అనిత, ఆసియా తదితరులు పాల్గొన్నారు.



భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాట్లాడుతున్న నాని

యువత భవిష్యత్‌కి బాబు గ్యారెంటీ

● టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర

గుంటూరు, జనవరి 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో యువత భవిష్యత్తుకు చంద్రబాబే గ్యారంటీ అని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) అన్నారు. గుంటూరు ఏటి అగ్రహారం జీరో లైన్ నుంచి ఆదివారం ఆయన నిర్వహించిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి, కక్ష రాజకీయాలు, వేధింపులు, ఉద్యోగాల పేరుతో వలంటీర్లను వంచించడం తప్ప చేసిందేమీ లేదన్నారు. జగన్‌రెడ్డిని గద్దె దించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తే యువత భవిష్యత్‌కు గ్యారెంటీ దొరుకుతుందని భరోసా ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని, కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయాయని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబు లాంటి సమర్థుడైన నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దాసరి రమణ, పరిశీల కుడు కనకాచారి, నిమ్మల శేషయ్య, తాళ్ల వెంకటేశ్‌యాదవ్, దాసరి జ్యోతి, షేక్ రఫీ, నాగూర్ బాషా, నాగూర్‌వలి, శ్రీనివాసరావు, గోపికృష్ణ సూర్య నారాయణ, షేక్ ననిదా తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలోనే నగరాభివృద్ధి

గుంటూరు(తూర్పు), జనవరి7: గుంటూరు నగరానికి అండర్ డ్రెయినేజి పనులకు రూ.500 కోట్లు, రాజధాని నిర్మాణానికి 2015లోనే రూ.1000 కోట్లు మంజూరు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానికి దక్కుతుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ వల్లూరు జయప్రకాష్ నారాయణ అన్నారు. నగరంలో చేపట్టిన విజయసంకల్ప యాత్ర ఐదోరోజు అరండల్‌పేటలో సాగింది. విజయ సంకల్పయాత్రకు ముఖ్య అతిదులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్, బీజేపీ నేతలు పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ లావు రత్తయ్య

విద్యార్థుల ప్రవర్తనను గమనించాలి

● విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

గుంటూరు(విద్య),జనవరి 7: అధ్యాపకులు, కౌన్సిలర్లు తరగతి గదిలోని విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని సోషల్ సైన్సెస్ అండ్ హుమానిటీస్, అకాడమీ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, ఐక్యూఏసీ, ఏపీఏ ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు అధ్యాపకులకు, కౌన్సిలర్‌లకు నిర్వహించిన వర్క్‌షాప్ ఆదివారం ముగిసింది. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ లావు రత్తయ్య విద్యార్థులకు అధ్యాపకులు వాళ్ల పరిధిని దాటి సరికొత్తగా ఆలోచించేలా ప్రేరిపించాలన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు అది విద్యార్థి సమస్యలా భావించకుండా తానైతే ఎలా ఎదుర్కొంటారో ఆ విధంగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ మనసంతా ప్రతికూల ఆలోచనలతో నిండిపోతే ఏ పనీ చేయాలనిపించదన్నారు. కార్యక్రమంలో ఏపీఏఐ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్రిష్ణ భరత్, డాక్టర్ పీ.స్వాతి, సైకాలజిస్ట్ గంగాధర్ బరెడ్డి, జర్నలిస్ట్ రమ్య అగస్తి, లక్ష్మీరావ్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ ధృక్పథం పెంపొందించాలి

● ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

గుంటూరు(విద్య), జనవరి 7: విద్యార్థుల్లో శాస్త్రీయ ధృక్పథం పెంపొందించి వారిని భావి శాస్త్రవేత్తలుగా తయారు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు సూచించారు. ఆదివారం స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని జీఎస్ఆర్ స్కూల్లో చెకుముకి సంబరాలు ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో 36 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ స్కూల్స్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ గొట్టిపాడు, జడ్పీహెచ్ఎస్ మందడం, బిఎస్ఆర్ మునిసిపల్ స్కూల్ మంగళగిరి, ప్రైవేటు స్కూల్స్ విభాగంలో సీఆర్ ఇంగ్లీషమీడియం స్కూల్, సెయింట్ ఆన్స్ స్కూల్, కొండవీడు పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో డాక్టర్ పోసాని శ్రీనివాస్, డాక్టర్ ఎఎస్‌ప్రసాద్, టీ.జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అవోపా ఆధ్వర్యంలో పెంఛన్ల పంపిణీ

గుంటూరు(విద్య)జనవరి 7: స్థానిక అరండల్‌పేటలో ఆదివారం ఆర్యవైశ్య ఆర్గనైజేషన్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్(అవోపా) ఆధ్వర్యంలో పేదలకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కేవీ బ్రహ్మం, వాసవిక్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుడిపాటి వెంకటభాస్కరరావు, ఇండియన్‌బ్యాంకు మేనేజర్ ఎస్ఎన్‌డీ మల్లేశ్వరరావు, పొట్టి నరేంద్ర, తుమ్మలపల్లి చంద్ర భాస్కరరావు, ఏ.రాంబాబు, ఉటూకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

షర్మిల చేరికతో భయపడుతున్న జగన్

● ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి

గుంటూరు, జనవరి 7: కాంగ్రెస్ పార్టీలో వైఎస్ షర్మిల చేరటంతో సీఎం జగన్‌కు భయం పట్టుకుందని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి అన్నారు. స్థానిక రాజీవ్‌గాంధీభవన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ బతికున్నంత కాలం కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేశారని గుర్తుచేశారు. కానీ సీఎం జగన్ ప్రధాని మోదీకి భజనచేస్తూ కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ ఆశయాల కోసం పనిచేస్తానని అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ తండ్రి ఆశయాలకు తూట్లు పొడుస్తూ అన్నివర్గాలను మోసంచేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైఎస్ ఆశయాల సాధన కోసమే కుమార్తె వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరారన్నారు. ఓటమి భయంతోనే వైసీపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత సజ్జల రామకృష్ణారెడ్డికి లేదని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, ఉడా మాజీ చైర్మన్ వణుకూరి శ్రీనివాసరెడ్డి, పార్టీ నేతలు పాల్ విజయ్‌కుమార్, రత్తయ్య, సుధీర్‌బాబు, కరీం, బాషా, జుబేర్, సాంబశివరావు, భాగ్యరాజ్ పాల్గొన్నారు.



రంగస్థల, సినీ నటులను సత్కరిస్తున్న నక్కా ఆనందబాబు తదితరులు

ఆకట్టుకున్న పౌరాణిక నాటక ప్రదర్శనలు

గుంటూరు(తూర్పు), జనవరి7: స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వేదికగా పౌరాణిక కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం 27వ వార్షికోత్సవాల నేపథ్యంలో సంస్థ అధ్యక్షుడు నల్లక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న పౌరాణిక నాటక ప్రదర్శనలు ఆదివారంతో ముగిసాయి. తొలుత చందనంనాయుడు చే 'పాండవోద్యోగం' నుంచి యుధిష్టర ఏకపాత్ర, డాక్టర్ ఏ.కోటేశ్వరరావు భవానిగా, రాజనర్తకిగా కే.వనజకుమారి భవానిలోని ఒక సన్నివేశాన్ని ప్రదర్శించారు. ముగింపు కార్యాక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ, టీడీపీ నేత మన్నవ సుబ్బారావు హాజరై ఉగ్గిరాల సీతారామయ్య, ప్రముఖ రంగస్థల నటులు ఏ.కోటేశ్వరరావు, చిట్టినేని లక్ష్మీనారాయణలు డాక్టరేట్ బిరుదు అందుకున్న సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమాలను సంస్థ గౌరవాధ్యక్షుడు సీహెచ్.కృష్ణారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సనిశెట్టి సాంబశివరావు, తన్నీరు దనారావు, బండి శ్రీకాంత్, సూరినారాయణ, రమణ, శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షించారు.



మందులు అందజేస్తున్న డేగల ప్రభాకర్

ప్రజాసేవే లక్ష్యంగా 'ఆరోగ్య ఆదివారం'

గుంటూరు, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ప్రజా సేవే లక్ష్యంగా భావించి ప్రతి ఆదివారాన్ని ఆరోగ్యవారంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మద్దిరాలకాలనీలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య బృందం 370 మందిని పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు. సందర్భంగా డేగల మాట్లాడుతూ ప్రస్తుత ఆహార విధానం వలన ఆరోగ్య సమస్యలు ఎక్కువయ్యాని, జబ్బును ముందుగా గుర్తించి సరైన సమయంలో వైద్యం తీసుకోవడం ద్వారానే ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. ప్రజల ఆరోగ్యం కోసం టీడీపీ నగర కమిటీ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ తూర్పు ఇన్‌చార్జి నసీర్ పాల్గొన్నారు. వైద్యులు అన్వేష్, జ్యోత్స్న, గోపి కృష్ణ, రాజశేఖర్, సురేష్‌లు వైద్య సేవలు అందించారు. సుభాని, ఎల్. వెంకటేశ్వర్లు, అమర్నాథ్, ఖాసీం బాబు, దుర్గప్రసాద్, జనసేన నేతలు మహంకాళి శ్రీనివాసరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'భవన్స్ సంక్రాంతి సంబరాలు'

గుంటూరు(విద్య)జనవరి 7: స్థానిక కలెక్టర్ బంగ్లా రోడ్డులోని భారతీయ విద్యాభవన్‌లో ఆదివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో పాఠశాల అధ్యక్ష,కార్యదర్శులు సిహెచ్ రంగనాథరాజు, గోపాలరాజు, కోశాధికారి మాజేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగాహాజరైన పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు తెలుగు, సంస్కృతి ,సంప్రదాయాలు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా గంగెరెద్దుల ఆటపాటలు, భోగిమంటలు, హరిదాసు కీర్తలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.హేమాంబ, హెచ్ఎం కృష్ణఉషశ్రీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

వీరప్రకాశ్‌కు విశిష్ఠ సేవాపురస్కారం

గుంటూరు(విద్య)జనవరి 7: నగరానికి చెందిన విశ్రాంత అధ్యాపకుడు, లయన్స్‌క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ నూతలపాటి వీరప్రకాశ్‌కు రాజమండ్రిలో జరుగుతున్న '2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు' లో విశిష్ట సేవా పురస్కారం అందజేశారు. గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి.హెచ్.మానవేంద్రరాయ్ చేతుల మీదుగా ఆయనఈ పురస్కారం అందుకున్నారు.

ఉద్యమాలపై ఉక్కుపాదం తగదు

గుంటూరు(తూర్పు), జనవరి7: రాష్ట్రంలో తమ సమస్యలపై పోరాడుతున్న అంగన్వాడీ, మునిసిపల్ కార్మికులు, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులపై ప్రభుత్వం నిర్బంధం అమలు చేయడం తగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక బ్రాడీపేట సిపిఎం కార్యాలయంలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత ముగింపు సమావేశంలో శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఉవ్వెత్తున్న ఉద్యమాలు, పోరాటాలు జరుగుతున్నా ప్రభుత్వం కనీసం స్పందించకుండా ఎస్మాప్రయోగించి ఉద్యమంపై నిర్బంధకాండను అమలుచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి విడదల రజిని

ప్రభుత్వాస్పత్రుల బలోపేతానికి కృషి

● వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రజిని వెల్లడి

గుంటూరు (మెడికల్) జనవరి 7: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధన ఆస్పత్రి వరకు బలోపేతం చేయటంతో పాటుగా వ్యాధులే రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యాశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఆదివారం గుంటూరు మెడికల్ కళాశాలలోని జింఖాన ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ వైద్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా పేదల ఇళ్లకే వైద్యులు వెళ్లి ఉచితంగా వైద్యసేవలను అందిస్తున్నట్లు మంత్రి రజిని తెలిపారు. ఆస్పత్రుల్లో ఒక్క పోస్టు ఖాళీ లేకుండా జీరో వేకెన్సీ విధానంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జయధీర్, రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ రమేష్, గుంటూరు అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ, జూనియర్ డాక్టర్స్ యూనియన్ నేతలు మంత్రికి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి రజని స్పందించి పీఆర్‌సీ ఎరియర్స్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, టైమ్‌బాండ్ ప్రమోషన్స్ ఇచ్చేందుకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జూనియర్స్ డాక్టర్స్ అసోసియేషన్, ప్రభుత్వ వైద్యుల సంఘం నేతలు మంత్రి విడదల రజనిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శాసనమండలి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, డైరక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీస్ డా. వెంకటేశ్వర్, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా, అకడమిక్ డీఎంఈ డాక్టర్ సూర్యశ్రీ, డైరక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పద్మావతి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీటీకె రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, జింఖానా కోఆర్డినేటర్ డాక్టర్ వెనిగళ్ల బాలభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అండర్-14 ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

● సెంట్రల్‌జోన్, నార్త్ జోన్ జట్ల మధ్య తొలి పోరు

గుంటూరు(తూర్పు),జనవరి7: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) గుంటూరుజిల్లా ఆధ్వర్యంలో అండర్-14 బాలుర ఇంటర్‌జోనల్ క్రికెట్ పోటీలు ఆదివారం పేరేచర్లలోని ఏసీఏ క్రీడాప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. జూనియర్ సెలక్షన్ కమిటీ సభ్యులు ఆర్‌వీ.నాగార్జున, కోటిరెడ్డి, సాగర్, సీతాపతి ముఖ్యఅతిథులుగా హజరై మ్యాచ్‌లను ప్రారంభించారు. సెంట్రల్‌జోన్, నార్త్‌జోన్ జట్ల మధ్య మొదటి మ్యాచ్ జరుగగా సెంట్రల్ జోన్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. తొలిరోజున సెంట్రల్ జోన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 76.2 ఓవర్లులో 10 వికెట్లు కోల్పోయి 291 పరుగులు సాధించింది. టీ.హర్షసాయి సాత్విక్ 132 బంతుల్లో 15 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 104 పరుగులు, పీవీఎస్ రేవంత్‌వర్మ 12 ఫోర్లతో 76 పరుగులు, జైసాయి రామ్‌చరణ్‌తేజ 14 ఫోర్లతో 63 పరుగులు సాధించి అవుట్ అయ్యారు. నార్త్‌జోన్ జట్టులో పీ.శ్యామ్ దినేష్ 16 ఓవర్లకు 64 పరుగులు ఇచ్చి 5 వికెట్లు, ఏ.శ్రీను 2 వికెట్లు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నార్త్ జోన్ జట్టు తొలి రోజు ఆట ముగిసే సమాయానికి వికెటు నష్టపోకుండా 13ఓవర్లలో 39పరుగులు సాధించింది. పోటీలను ఏసీఏ జిల్లా కార్యదర్శి డీ.రమేష్ కుమార్ పర్యవేక్షించారు.



మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న జూనియర్ సెలక్షన్ కమిటీ సభ్యులు

ఆలపాటి ప్రజాపాదయాత్రను జయప్రదం చేద్దాం

● పట్టణ, మండల పార్టీ అధ్యక్షుడు హరిప్రసాద్, కోటేశ్వరరావు

తెనాలి రూరల్, జనవరి 7: నేటి నుంచి ప్రారంభం కానున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేపట్టిన ప్రజా పాదయాత్ర కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని టీడీపీ పట్టణ, మండల అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావులు కోరారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పాదయాత్రకు సంబంధించిన వివరాలను వారు వివరించారు. సోమవారం ఉదయం 8గంటలకు మండలంలోని సంగంజాగర్లమూడి నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఆ గ్రామంలో పర్యటించి అక్కడ రోడ్డుమార్గంగా మధ్యాహ్నానికి చావావారి పాలెం పర్యటన అనంతరం మధ్యాహ్నభోజనం చేసుకుని తిరిగి అంగలకుదురు వరకూ పాదయాత్ర సాగనుందన్నారు. మంగళవారం ఉదయం అంగలకుదురులో పాదయాత్ర ప్రారంభవుతుందని కోపల్లె, కఠెవరం గ్రామాల పర్యటన జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం కఠెవరం నుంచి మొదలై ఎరుకలపూడి, గుడివాడ గ్రామాల్లో పర్యటించనున్నారన్నారు. గురు, శుక్ర, శనివారాలు గుడివాడ గ్రామం నుంచి కొలకలూరు, ఖాజీపేట, హాఫ్‌పేట, హుస్సేన్‌నగర్ గ్రామాల మీదుగా పాదయాత్ర జరుగుతుందన్నారు. సంక్రాంతి అనంతరం మిగిలిన గ్రామాల్లో కూడా పర్యటన కొనసాగుతుందని తెలిపారు. పెద్దసంఖ్యలో ప్రజలందరూ ఈ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

● డీఆర్‌డీఏ ప్రాజెక్టు జిల్లా అసిస్టెంటు మేనేజర్ నారాయణరావు



విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ చేస్తున్న నారాయణరావు, ప్రసాద్ తదితరులు

తెనాలి, మారీసుపేట జనవరి 7: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు జిల్లా అసిస్టెంటు మేనేజర్ పులిగడ్డ నారాయణరావు అన్నారు. స్థానిక రజకపేటలోని ఆర్‌వీఎస్ సొసైటీ కార్యాలయంలో ఆదివారం ఆర్‌వీఎస్ సొసైటీ ఆధ్వర్యంలో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న రజక విద్యార్థులకు రానున్న పదో తరగతి పరీక్షలలో అధిక మార్కులను పొందేందుకు ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌డీఏ ప్రాజెక్టు జిల్లా అసిస్టెంటు మేనేజర్ పులిగడ్డ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులకు పరీక్ష మెటీరియల్స్, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొండవీటి శ్రీనివాసరావు, వీర్లపాటి మురళీకృష్ణ, పేటేటి శ్రీనివాసరావు, పోతార్లంక శివనాగలక్ష్మి, వెంకటరెడ్డియ్య తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు రావినూతల



సాహితీవేత్త శ్రీరామూర్తి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అభ్యుదయ కళాసమితి సభ్యులు

తెనాలి, మారీసుపేట జనవరి 7: నటుడు, రచయిత, దర్శకుడు రావినూతల శ్రీరామూర్తి చిరస్మరణీయుడని అభ్యుదయ కళాసమితి ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక గాంధీనగర్‌లోని బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ హాలులో ఆదివారం నటుడు, రచయిత, దర్శకుడు రావినూతల శ్రీరామూర్తి సంస్మరణ సభను అభ్యుదయ కళాసమితి సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అభ్యుదయ కళాసమితి ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల శ్రీనివాసరావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా చైతన్యం కోసం సంగీత, సాహిత్య, నాటక ప్రదర్శనల ద్వారా చైతన్యపరిచిన మహానటుడు, దర్శకుడు రావినూతల అని అన్నారు. కార్యక్రమంలో నవ్యాంధ్రప్రదేశ్ నంది నాటకోత్సవాలో ప్రథమ నంది అవార్డును పొందిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో బెల్లంకొండ వెంకట్, పందిటి సుబ్బారావు, వెలగా సుభాష్, చంద్రబోసు, శ్రీదేవి, విజయలక్ష్మి, మోహనరావు, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలుడికి వేద పారాయణం



వేద పండితులు మణికంఠ శర్మను సత్కరిస్తున్న వీరవల్లి మురళి, ఉపసర్పంచ్ నాగభూషణం, శ్రీనివాస్ తదితరులు

తెనాలి, మారీసుపేట జనవరి 7: మండల పరిధిలోని అంగలకుదురులో ఆదివారం శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా వేద పారాయణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అమరావతి మండలం యండ్రాయి గ్రామం శ్రీగీతావెంకటేశ్వర వేద పాఠశాల పండితులు మణికంఠ శర్మ శిష్యబృందం 51మంది వేద పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, పంటలు సంవృద్ధిగా పండి పంటలు ఇంటికి చేరాలని వేణుగోపాలుడికి పారాయణాన్ని, ప్రత్యేక పూజలను నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కనగాల నాగభూషణం, ఆలయ ప్రధాన అర్చకులు దివి శ్రీనివాసాచార్యులు, గణేష్ యూత్ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

తెనాలి క్రైం, జనవరి 7: రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్‌పై సోషల్ మీడియా వేదికగా ఇందనం నాగరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఇతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెనాలి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు ఆదివారం ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీసీ నాయకులు కుర్రా శ్రీను, శివరామకృష్ణ, రామ్‌ప్రసాద్, మురళి తదితరులున్నారు.

వీఎస్ఆర్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తెనాలి అర్బన్, జనవరి 7: వీఎస్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం నిర్వహించారు. 1978-81లో బీకాం చదివిన విద్యార్థులు సమావేశమై నాటి మధుర జ్ఞాపకాలతో గడిపారు. నాలుగు దశాబ్దాల తరువాత 80మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారని నిర్వాహకులు తుళ్లూరు శ్రీనివాసరావు చెప్పారు. నాటి గురువులు నన్నపనేని ముకుందరావు, కె.పిచ్చయ్య, కల్లం సత్యనారాయణ, జానకిరామయ్య, శివప్రసాద్, దుర్గాప్రసాద్, కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్‌లను సన్మానించారు. శివరామప్రసాద్, జయప్రకాష్, రుక్మిణి, ప్రతాపరెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

అన్న క్యాంటీన్‌లకు దాతల సహకారం



ఆహారం పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

తెనాలి, మారీసుపేట, జనవరి 7: పట్టణంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లకు దాతల సహకారం అభినందనీయమని టీడీపీ నాయకులు క్రొత్తపల్లి రమేష్ అన్నారు. స్థానిక మార్కెట్ సెంటరులోని అన్న క్యాంటీన్‌లో ఆదివారం కొడాలి లక్ష్మీరాజ్యం 4వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కొడాలి ప్రతాప్, విద్యాసాగర్, వారి కుటుంబ సభ్యుల సహకారంతో పేదలకు అన్నదానం చేశారు. శివాజీ చౌక్‌లో పుట్టి గోపీచంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో పేదలకు ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాదల కోటేశ్వరరావు, వెనిగళ్ళ శివప్రసాద్, సోమవరపు సాంబశివరావు, గోగినేని రమేష్, ముళ్ళపూడి వెంకట్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులతో ఆనందం.. ఆరోగ్యం

● ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు అభినందనీయం

● రెండో అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ జె.శ్రీసీత



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

తెనాలి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): సంప్రదాయ ముగ్గుల వెనుక ఆనందంతో పాటు ఆరోగ్యం కూడా దాగి ఉందని రెండో అదనపు మేజిస్ట్రేట్ జె.శ్రీసీత తెలిపారు. ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలు ఆదివారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరిగాయి. 126 మంది మహిళలు, చిన్నారులు, వృద్ధులు పోటీలో పాల్గొని తమ ముగ్గుల ప్రావీణ్యానికి మెరుగులు దిద్దారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జె.శ్రీసీత మాట్లాడుతూ భావితరాలకు గొప్ప విలువలను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సంప్రదాయ బద్ధమైన ముగ్గులు వేసేలా మహిళలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ముగ్గులు వేయడం వెనుక సైన్స్ దాగి ఉందన్నారు. ఆధునిక నాగరికత కారణంగా సంప్రదాయాలు మరుగున పడుతున్నాయని, వాటిని భావితరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆ బాధ్యతను ఏబీఎన్-ఆంధ్రజ్యోతి తీసుకోవడం, మహిళల్లో సంప్రదాయ విలువలు పెంపొందించేలా ముగ్గుల పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఏపీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ రాజకుమారి మాట్లాడుతూ సంక్రాంతి సంతోషం, సంప్రదాయం ఉట్టిపడేలా ఇంటి ముంగిట రంగవల్లులు తీర్చిదిద్దడం సనాతన సంప్రదాయమన్నారు. ముగ్గులతో ఇంటి ముంగిట రంగుల అందాలే కాకుండా, వాటిని తీర్చిదిద్దుతున్న మహిళల ఆరోగ్యం కూడా దాగిఉందన్నారు. ముగ్గులు వేయడం శారీరక వ్యాయామమని, దీనిద్వారా మహిళలకు మేలు జరుగుతుందన్నారు. 15ఏళ్లగా ఆంధ్రజ్యోతితో కలిసి ముగ్గుల పోటీలకు సహకారం అందిస్తున్న గణేష్ యూత్ మిత్రబృందాన్ని ఆమె అభినందించారు.

ఆంధ్రజ్యోతితో 15 ఏళ్ల అనుబంధం: మురళి

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు స్థానిక స్పాన్సర్‌గా 15 సంవత్సరాలుగా కలిసి నడవటం సంతోషంగా ఉందని గణేష్ యూత్ కన్వీనర్ మురళి తెలిపారు. సంప్రదాయ విలువలను పరిరక్షణకు ఆంధ్రజ్యోతి చేస్తున్న సేవలో తాము భాగస్వామి కావడం మరువలేనిదన్నారు. ప్రతి సంవత్సరం గ్రామీణ మహిళలే కాక పట్టణ యువత కూడా ముగ్గులు వేయడానికి పోటీ పడటం చూస్తే మన సంస్కృతి భావి తరాల్లోనూ పదిలంగానే ఉందనిపిస్తుందన్నారు. పండుగల ప్రాధాన్యం ఈ కార్యక్రమాల ద్వారా భావి తరాలకు చేరుతుందన్నారు.

మొదటి బహుమతి రావడం సంతోషకరం: నాగజ్యోతి

తెనాలి రూరల్, జనవరి 7: ఏబీఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహించిన ముగ్గులు పోటీల్లో పాల్గొని మొదటి ప్రైజ్ గెలుచుకోవడం సంతోషంగా ఉందని డీ.నాగజ్యోతి ఆనందవ్యక్తం చేశారు. తెలుగుసంస్కృతిని ఉట్టిపడేలా నిర్వహించిన ముగ్గుల పోటీలకు వివిధ ప్రాంతాల నుండి మహిళలు వచ్చి వారిలో ఉన్న ప్రతిభను కనబరచేలా ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన ఆంధ్రజ్యోతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి సంవత్సరం పాల్గొంటాం: ద్వితీయ విజేత దుర్గభవాని

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహించే ముగ్గుల పోటీల్లో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వచ్చి ముగ్గులు వేస్తానని గత సంవత్సరంలో జరిగిన పోటీల్లో తనకు తొలిప్రైజ్ వచ్చిందని ఈ ఏడాదికూడా తొలిప్రైజ్ సాధించేలా ముగ్గులు వేసానని రెండవప్రైజ్ వచ్చినట్లు దుర్గభవాని చెప్పారు. సంక్రాంతి అంటేనే సంస్కృతి సాంప్రదాయాలను నిలువుటద్దంగా ఉండే పండుగని అటువంటి పండుగ ముందుగానే ఏబీఎన్ ఆంధ్రజ్యోతి తీసుకువచ్చిందని తనకు ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకులకు, స్పాన్సర్స్ గణేష్‌యూత్ అంగలకుదురు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభను వెలికితీస్తున్నారు: సాయి చైతన్య ఈమని

ముగ్గుల పోటీల్లో పాల్గొని తోటి మహిళలతో పాటు ఆకర్షణీయమైన ముగ్గు గీయాలని వచ్చానని తనకు మూడవప్రైజ్ రావడం ఎంతో సంతోషంగా ఉందని ఈమని నుంచి వచ్చిన సాయి చైతన్య అన్నారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చిన మహిళలు గీసిన ముగ్గులను చూస్తే కళ్లు చెదిరాయని ఎంతో చక్కటి ప్రతిభ వెలికి తీసిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలి



తెనాలిలో కళ్లకు, చెవులకు అడ్డుపెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

తెనాలి అర్బన్, జనవరి 7: అంగన్‌వాడీలపై ప్రవేశపెట్టిన ఎస్మా చట్టాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అసోసియేషన్ జిల్లా నాయకురాలు కుమారి డిమాండ్ చేశారు. 27రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు ఆదివారం విజయవాడ రోడ్డులోని శిబిరంలో చెడు వినవద్దు, కనవద్దు, మాట్లాడవద్దు అనే రీతిలో చేతులు అడ్డుపెట్టుకుని నిరసన తెలిపారు. కనీస వేతనం అమలు చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉండటం శోచనీయమని, చట్టాలను ప్రవేశపెట్టి బెదిరించాలనుకోవడం అవివేకమన్నారు. కనీస వేతనం కూడా లేని ఉద్యోగులపై ఈ చట్టం ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. పావని, అనురాధ, చంద్రకళ, స్వప్న, సైదా, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



పొన్నూరులో జరిగిన నిరసన దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

● కొల్లిపర: అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏపీ రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యల సాధన కోసం చేస్తున్న సమ్మె 27వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు కోటా చంద్రశేఖర్, అంగన్‌వాడీ మండల స్థాయి నాయకులు డి. శివపార్వతీ, ఆదిలక్ష్మి, గుంటూరు స్వర్ణలత, దీప్తి, శ్రీలక్ష్మి, సువర్ణలత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

● పొన్నూరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తూ ప్రయోగించిన ఎస్మా ప్రయోగానికి భయపడేదే లేదని అంగన్‌వాడీ వర్క్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎంవీ సుకన్య అన్నారు. ఆదివారం 27వ రోజు పట్టణంలో అంగన్‌వాడీల నిరసన దీక్షలు కొనసాగాయి. దీక్షల శిబిరానికి మద్దతు పలికిన సీఐటీయూ నాయకుడు నిమ్మకూరి రమేష్‌బాబు మాట్లాడుతూ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించమని కోరిన అంగన్‌వాడీలపై ప్రభుత్వం కఠినవైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం ఎస్మాను ఉపసంహరించుకోవటంతోపాటు, అంగన్‌వాడీల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో కష్టపడితే ఏదైనా సాధించవచ్చు

ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు



విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లను ప్రదానం చేస్తున్న ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తదితరులు

పెదకాకాని, జనవరి 7: నేటి విద్యార్థులకు మంచి సౌకర్యాలు, సదుపాయాలు లభ్యమవుతున్నాయని, కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వంటి సంస్థలు ఎంతగానో ప్రోత్సహిస్తున్నాయని, విద్యార్థులు మంచి ప్రణాళికతో కష్టపడితే జీవితంలో ఏదైనా సాధించవచ్చునని ఎమ్మెల్సీ కె. ఎస్. లక్ష్మణరావు అన్నారు. ఆదివారం గుంటూరు జిల్లా ,పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్యపురం లోని కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ స్కాలర్ షిప్స్ ప్రదానోత్సవ సభలో కేఎస్ లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఇ వి నారాయణ అధ్యక్షత వహించారు. కేఎస్ లక్ష్మణ్ రావు ప్రసంగాన్ని కొనసాగిస్తూ అధ్యాపక ఉద్యమాలలో అత్యంత కీలకపాత్ర పోషించిన డాక్టర్ ఇ వి.నారాయణ ప్రిన్సిపల్‌గా పదవీ విరమణ తర్వాత ఇంతటి బృహత్తర కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ విశ్రాంత అదనపు కమిషనర్ వై సత్యనారాయణ, టొబాకో బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు, హెల్త్ సెక్రటరీ డాక్టర్ మంజుల టాటా తదితరులు ప్రసంగించారు. సభలో ప్రతిభగల పేద విద్యార్థులకు 600మందికి పైగా స్కాలర్‌షిప్ చెక్కులను అందజేశారు. సభలో అవినిగడ్డ ప్రగతి ఇనిస్టిట్యూషన్స్ కరస్పాండెంట్ ఎస్.పూర్ణచంద్రరావు, ఆడిటర్ నందూరి ఆనందకృష్ణ, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ కే అశోక్‌రావు, పారిశ్రామికవేత్త ఆర్ ప్రసాద్ జడ్పీసీటీ ఆర్.కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

మానవతా వాది ఏసురత్నం

తెనాలి అర్బన్, జనవరి 7: అణగారినవర్గాలకు అండగా నిలబడిన మానవతా వాది కనపర్తి ఏసురత్నం అని నాగార్జున విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ చల్లపల్లి స్వరూపరాణి చెప్పారు. కవిరాజా పార్కులో ఆదివారం సాహితీ సాంస్కృతిక వేదిక భిన్నస్వరాలు ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏసురత్నం అందించిన సేవలను పలువురు గుర్తుచేశారు. బొల్లిముంత కృష్ణ, బాబుప్రసాద్, సురేష్, కనపర్తి బెన్‌హర్, నాజర్, అబ్రహం లింకన్, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

బీసీల వెన్ను విరుస్తున్న జగన్‌రెడ్డి: టీడీపీ

పొన్నూరు టౌన్, జనవరి 7: సీఎం జగన్‌మోహన్ రెడ్డి బీసీల వెన్ను విరుస్తున్నారని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరంకి రంగారావు ఆరోపించారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రంగారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 74మంది బీసీ నేతలు నాలుగున్నర ఏళ్లలో నరికి చంపబడ్డారని ఆరోపించారు. 5వేల మంది బీసీలపై దాడులు, అక్రమకేసులు, జైలు నిర్బంధాలు జరిగాయన్నారు. సమావేశంలో బీసీ నాయకులు షైల వెంకటరామరాజు, డి. భాస్కరరావు, బి.శ్రీనివాసరావు, వెంకట్రావు, టి.ఏడుకొండలు, తోట శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాపై అవగాహన సదస్సు

తెనాలి క్రైం, జనవరి 7: జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌కు ఆదివారం సోషల్ మీడియాపై అవగాహన సదస్సు నిర్వహించారు. జనసేన పార్టీ ఐటీ హెడ్ శ్రీని మిరియాల ఈ తరగతులను నిర్వహించారు. పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ సోషల్ మీడియా విభాగం సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ నానాటికీ విస్తరిస్తున్న సోషల్ మీడియాపై అవగాహన కలిగి ఉండటం అవసరం అన్నారు. కార్యక్రమంలో తెనాలి ప్రాంత పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న వివిధ వంశీయుల మహిళలు

పలు వంశీయుల ఆత్మీయ సమ్మేళనం

కొల్లిపర, జనవరి 7: ప్రతి సంవత్సరం అందరూ ఒక్కమారు సంక్రాంతి పండుగకు కలుసుకునే సంప్రదాయంతో గ్రామం కళకళలాడింది. ఆ వంశీయుల అనుబంధం ఒకచోటకు చేర్చింది. మండల కేంద్రం కొల్లిపరకు చెందిన అరిమండ, బొంతు, వుయ్యూరు, తియ్యగూర వంశీయులు ఆదివారం పరస్పరం కలుసుకున్నారు. దూరప్రాంతాలలో ఎక్కడ ఉన్నా ఏటా కలుసుకునే సంప్రదాయాన్ని ఆ వంశస్థులు పాటిస్తున్నారు. తమ ఆడపడుచులను కూడ పిలిచి పసుపు, కుంకుమలతో పాటు బట్టలు పెట్టి దీవించి పంపడం ఆనవాయితీ. ఆదివారం ఏర్పాటు చేసిన సామూహిక విందు భోజనానికి 6వేల మంది హాజరయ్యారు. గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సామూహికంగా విందు భోజనం చేశారు. దీంతో గ్రామం అంతా పండుగ వాతావరణం నెలకొంది.

విద్యార్థులకు కరాటేపై శిక్షణ

తెనాలి, మారీసుపేట జనవరి 7: స్థానిక చెంచుపేటలోని ఏఎస్ఎన్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఉచిత ఏరోబిక్ డ్యాన్సు, కరాటే క్లాసులను తెనాలి స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రతి రోజు ఉదయం ఒక గంట పాటు కోచ్ కె.శ్రీకాంత్ మాస్టర్ కోచింగ్ ఇస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్టేడియం ఇంచార్జ్ కె నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.సునీల్, రాజేంద్రరెడ్డి, శ్యామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నిబాధిత కుటుంబానికి వేద విద్యార్థుల అండ



అగ్ని బాధిత కుటుంబానికి సాయంచేస్తున్న శ్రీవేద స్కూల్ నిర్వాహకులు

పొన్నూరు టౌన్, జనవరి 7: మండల పరిధిలోని మన్నవ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి శ్రీవేదా హైస్కూల్ విద్యార్థులు అండగా నిలిచారు. ఆదివారం విద్యార్థుల సహకారంతో రూ.55వేల నగదు, దుస్తులు, వంట సామగ్రిని బండ్లమూడి నల్లరావు బాధిత కుటుంబానికి పాఠశాల డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ అంబటి ఏడుకొండలు చేతుల మీదుగా అందచేశారు. బాధిత కుటుంబం గురించి తెలుసుకున్న విద్యార్థులు పాఠశాల నిర్వాహకులతో కలిసి ఈ నగదు వితరణ అందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన విద్యార్థులను మన్నవ గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.



కోలాట ప్రదర్శన చేస్తున్న మహిళలు

భక్తి శ్రద్ధలతో గోదా, సీతా దేవికి సారె సమర్పణ

పొన్నూరు టౌన్, జనవరి 7: పట్టణంలోని తెలగపాలెం రామమందిరంలో అమ్మవార్లకు సారె సమర్పణ ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ఆలయంలో కొలువుతీరిన శ్రీసీతాలక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలు ఊరేగింపుగా గోదాదేవికి, సీతదేవికి సారెను తీసుకువచ్చారు. ఈ ఊరేగింపులో మహిళలు చేసిన కోలాట ప్రదర్శన పట్టణ వాసులను విశేషంగా ఆకట్టుకుంది. సారె సమర్పణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆలయ అర్చకస్వాములు చిలకపాటి లక్ష్మణ్ రామాచార్యులు, దేవరాజస్వామి, తిరుపావయ్ పారాయణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రహీమ్ సాహెబ్ కవితకు ఉత్తమ అవార్డు



బహుమతి అందుకుంటున్న కవి రహీమ్ సాహెబ్

పొన్నూరు టౌన్, జనవరి 7: పొన్నూరు పట్టణానికి చెందిన కవి, రచయిత ఆర్టీసీ కండక్టర్ షేక్ రహీమ్‌సాహెబ్ రచించిన కవితకు ఉత్తమ అవార్డు లభించింది. రాజమహేంద్రవరం గైట్ కళాశాలలో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలో రహీమ్ సాహెబ్ పాల్గొన్నారు. రహీమ్ సాహెబ్ రచించి పఠించిన అమ్మతనం ఊరేగింది కవితా గానానికి సభికులు, నిర్వాహకుల ప్రశంసలు లభించాయి. రహీమ్ సాహెబ్‌ను డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొలూరి సత్కరించి మెడల్, ప్రశంసాపత్రం అందించారు. అలాగే కొత్తఊరు అనే కథకు ప్రత్యేక బహుమతి లభించింది. ఓవైపు ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేస్తూనే మరోవైపు సాహిత్య రంగంలో రాణిస్తున్న రహీమ్ సాహెబ్‌ను సాహిత్య ప్రియులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

వైభవంగా శలపాడు రామాలయంలో ధనుర్మాస పూజలు



భక్తులకు దర్శనమిస్తున్న సీతారామసమేత లక్ష్మణస్వామి

చేబ్రోలు, జనవరి 7: మండలంలోని శలపాడులో సీతారామసహితలక్ష్మణ స్వామి, ఆంజనేయస్వామి వారి ఆలయంలో ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు గంజాం మహేంద్రబాబు ఆధ్వర్యంలో తెల్లవారుజామునుంచే స్వామివారికి వివిధ పుష్పాలతో ప్రత్యేక అలంకారం, అనంతరం భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపి స్వామివారి తీర్థ ప్రసాదాలు వినియోగం చేస్తున్నారు. ధనుర్మాసం సందర్భంగా జరుగుతున్న ప్రత్యేక పూజల్లో పెద్దసంఖ్యలో గ్రామంలోని భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుంటున్నారు.

ప్రతి ఒక్కరికి కంటి చూపు ఎంతో ప్రధానమైనది

● డాక్టర్ రమా తారకనాథ్, డాక్టర్ జేకే రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ జేకే రెడ్డి, కంటి వైద్య నిపుణులు.

పెదకాకాని, జనవరి 7: ప్రతి ఒక్కరికి కంటిచూపు ఎంతో ప్రధానమైనదని ప్రముఖ నరముల వైద్యులు డాక్టర్ రమాతారకనాథ్, కోయంబత్తూర్ శంకర్ కంటి ఆసుపత్రి కార్నియా స్పెషలిస్ట్ డాక్టర్ జెకే రెడ్డిలు తెలిపారు. ఆదివారం గుంటూరులోని ఓ ప్రైవేటు హోటల్లో పెదకాకాని శంకర్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో శంకర అకాడమీ విజన్ నేతృత్వంలో నిరంతరం వైద్య విద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెదకాకాని శంకర్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ సుధాకర్ పొట్టి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ తారకనాథ్, డాక్టర్ జెకే రెడ్డిలు మాట్లాడుతూ కంటి విభాగంలో జరుగుతున్న కొత్త ఆవిష్కరణలను, సులభ చికిత్స పద్ధతులతో కూడిన వైద్యం కంటి డాక్టర్లకు, కంటి వైద్య విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వివరించారు. నేత్ర వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కంటి సంబంధిత అధునాతన చికిత్స విధానాలు విద్యార్థులకు ఉపయోగపడేలా వివరించారు. కార్యక్రమంలో మధురై అరవింద కంటి ఆస్పత్రి నరముల స్పెషలిస్ట్ డాక్టర్ మహేష్, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ ఫర్నికుమార్, డాక్టర్ మోపతి శివప్రసాద్, డాక్టర్ రామలింగారెడ్డి, 210 మంది వివిధ జిల్లాల నుంచి వచ్చిన నేత్ర వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.